# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సంపుటి : 14 | సంచిక : 37 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 05-02-2026 | పేజీలు :12 | వెల :03/-




వార్మప్‌లోనూ అదే జోరు



## క్యాన్సర్‌పై అవగాహనే శ్రీరామరక్ష: మంత్రి టీజీ భరత్

● నగరపాలక కార్మికుల పిల్లలకు ఉచితంగా క్యాన్సర్ నిరోధక టీకాలు

● బచ్చు జానకిరాం ఫౌండేషన్ సేవా గుణం అభినందనీయం

● ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ముందస్తు పరీక్షలపై చైతన్యం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు అవగాహనే ప్రధాన ఆయుధమని, ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ఈ మహమ్మారిని పూర్తిగా నయం చేయవచ్చని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బచ్చు జానకిరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు

మిగతా 3వ పేజీలో.......



## బీసీ సంక్షేమంపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

అమరావతి, ఫిబ్రవరి 04:పల్లె వెలుగు

రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. బుధవారం నాడు రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కీలక ఆదేశాలు జారీ చేశారు ముఖ్యమంత్రి. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల నిర్మాణంతోపాటు సురక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## అరచేతిలో ప్రచారాస్త్రం

● తక్కువ ఖర్చు ఎక్కువ ప్రచారం ● గ్రూపులో పోస్టులు పెడుతూ ఓటు వేయాలని విజ్ఞప్తి ● ప్రచారంలో దూకుడు

పల్లె వెలుగు

మున్సిప ల్ ఎన్నికలకు మరో వారం రోజులు గడువు మాత్ర మే ఉంది. అభ్యర్థులు ప్రచారానికి అతి తక్కువ సమయం ఉంది. దీంతో సోషల్ మీడియా వార్‌కు తెరలేపారు. సామాజిక మాధ్యమాలలో పోటాపోటీ గా ప్రచారం మొదలు పెట్టారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లను ఉపయో గించుకొని ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో ఉన్నారు.– వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ అస్త్రాలు. మున్సిప ల్ ఎన్నికలకు మరో వారం రోజులు గడువు మాత్ర మే ఉంది. అభ్యర్థులు ప్రచారానికి అతి తక్కువ సమయం ఉంది. దీంతో సోషల్ మీడియా వార్‌కు తెరలేపారు. సామాజిక మాధ్యమాలలో పోటాపోటీ గా ప్రచారం మొదలు పెట్టారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

పల్లె వెలుగు

–గతేడాదిలో మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలన రద్దైంది. –బుధవారం రాష్ట్రపతిపాలన రద్దు చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు. –ఈమేరకు బుధవారం తాజా ప్రకటన వెలువడింది.– 'రాజ్యాంగంలోని ఆర్టికల్ 356లోని క్లాజు (2) ద్వారా ఇచ్చిన అధికారాలను వినియోగించుకుని భారత రాష్ట్రపతి అయిన నేను (ద్రౌపది ముర్ము) ఫిబ్రవరి 13, 2025 మణిపూర్ రాష్ట్రానికి సంబంధించి ఆ ఆర్టికల్ కింద జారీ చేసిన ప్రకటనను నేను ఫిబ్రవరి 4న 2026న రద్దు చేస్తున్నాను' అని ప్రకటన పేర్కొంది. –కాగా, రాష్ట్రపతి పాలన రద్దు చేసే ఒకరోజు ముందే అంటే మంగళవారమే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేస్తూ కేంద్ర హోంమంత్రిత్వశాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి పేరును కూడా బిజెపి మంగళవారమే ప్రకటించింది. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్‌ను కాబోయే ముఖ్యమంత్రిగా బిజెపి వెల్లడించింది. రాష్ట్రపతి పాలనను రద్దు చేయమని బిజెపి ఎమ్మెల్యేలు కూడా పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశం తర్వాత రాష్ట్రపతి పాలన రద్దు చేసే దిశగా ప్రయత్నాలు జరిగాయి.

## వాంగ్‌చుక్ నిర్బంధాన్ని సమీక్షించండి కేంద్రానికి సుప్రీం సూచన



పల్లె వెలుగు

పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుగ్‌ఆరోగ్య పరిస్థితిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఆందోళన వ్యక్తం చేసింది. వాంగ్‌చుక్ నిర్బంధంపై పునఃసమీక్షించాలని కేంద్రానికి సూచించింది. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని ఆయన హెల్త్ రిపోర్ట్ ద్వారా తెలుస్తోందని జస్టిస్ పేర్కొంది.



## మోదీ మలేసియా పర్యటన ఖరారు

పల్లె వెలుగు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండ్రోజుల అధికారిక పర్యటనకు మలేసియా వెళ్తున్నారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానం మేరకు ఫిబ్రవరి 7,8 తేదీలో మలేసియాలో పర్యటించనున్నట్టు కేంద్ర విదేశాంగ శాఖ బుధవారంనాడు తెలిపింది. మలేసియాలో మోదీ పర్యటించనుండటం ఇది మూడోసారి. అయితే 2024 ఆగస్టులో ఇరుదేశాలు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య సంబంధాలను కుదుర్చుకున్న తరువాత మలేసియాలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతే ప్రధాన లక్ష్యంగా మోదీ పర్యటన ఉంటుందని ఎంఈఏ తెలిపింది.

## రేపు వైసిపి సీమ సభకు అనుమతి

పల్లె వెలుగు

రాయలసీమకు సిఎం చంద్రబాబు ప్రభుత్వం అన్యాయం చేస్తోందంటూ వైసిపి గురువారం నాడు నిర్వహించతలపెట్టిన సభకు అనుమతినిచ్చేందుకు పోలీసులు సమ్మతించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి చంద్రబాబు సర్కార్ చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ నిర్వహించబోయే సభకు అనుమతి ఇవ్వలేదంటూ దాఖలైన పిటిషన్‌ను బుధవారం న్యాయమూర్తి యడవల్లి లక్ష్మణరావు విచారించారు.



## ఉపాధి బిల్లులన్నీ అప్‌లోడ్ చేయాలి

### –పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ

పల్లె వెలుగు

జిల్లాలో ప్రగతిలో ఉన్న ఉపాధి హామీ పనులను యుద్ధప్రాతి పదికన పూర్తిచేసి, బిల్లులన్నీ అప్‌లోడ్ చేయాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణతేజ అధికా రులను ఆదేశించారు. బుధవారం నగరంలోని ఓ కల్యాణమండపంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ఉపాధి హామీ పనులు, నిధుల వ్యయంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 912 పంచాయతీల్లో 2017 నుంచి ఇప్పటివరకు సుమారు 13,839 పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వాటిని తక్షణమే పూర్తిచేయాలన్నారు. 2025– 26 సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.214కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. మార్చి 15నాటికి బిల్లుల ప్రక్రియను పూర్తిచేసి, పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే రూ.111.72కోట్ల బిల్లులను అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు.

## బిజెపి అధ్యక్షురాలిగా ఒక్క మహిళ లేదు–ఖర్గే

పల్లె వెలుగు

రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వంపై రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. సభలో బుధవారం ఆయన మణిపూర్‌పై మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో 200 మంది చనిపోయారు. 70 వేల మంది నిరాశ్రయులయ్యారు. మణిపూర్‌ను ఓ మిలటరీ జోన్‌గా మార్చేశారు అని ఖర్గే ఆరోపించారు. ఈ సందర్భంగా ఖర్గే మోడీని ఎద్దేవా చేశారు. 'పోర్చుగల్ నుంచి భారతదేశానికి రావడానికి వాస్కోడిగామాకు 11 నెలలు పట్టిందని చరిత్ర చెబుతుంది. స్పెయిన్ నుంచి



ఉత్తర అమెరికాకు చేరుకోవడానికి కొలంబస్‌కు రెండు నెలలు పట్టింది. కానీ విషాదమేమిటంటే దేశంలో ఉన్న మణిపూర్ రాష్ట్రానికి చేరుకోవడానికి మన ప్రధానికి రెండేళ్లు పట్టింది' అని ఖర్గే చురకలంటించారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండి 60 సంవత్సరాలు అయింది.

## చంద్రన్న బీమా ఎప్పుడు?

పల్లె వెలుగు

కార్మికుల సంక్షేమంపై స్పందన కరువు. ఎన్నికల హామీలను గాలికి వదిలేసిన కూటమి సర్కార్. వైసిపి బాటనే కూటమి ప్రభుత్వం. తాము అధికారంలోకి వస్తే కార్మికులకు రూ.10 లక్షల బీమా వర్తింప చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంత వరకు ఆచరణకు నోచుకోలేదు. అంతేగాక ప్రతి ఏటా కార్మిక శాఖ ద్వారా అమలు చేయాల్సిన పలు సంక్షేమ పథకాలు ఏడాదిన్నరగా నిలిచిపోయాయి. 2019 నుంచి 2024 వరకు వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరులోనే కూటమి ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోంది. తాము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందున కార్మిక శాఖ నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు ఇవ్వనవసరం లేదని వైసిపి ప్రభుత్వం జారీ చేసిన జీవో 1214 ఇప్పటికీ అమలవుతుండటమే దీనికి నిదర్శనం. కార్మిక సంక్షేమ బోర్డుకు లేబర్ సెస్సు రూపంలో వసూలు చేస్తున్న నిధులు చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుండి రూ.4 వేల కోట్ల వరకు ప్రభుత్వ ఖాతాలో నిల్వ ఉన్నాయి. రాష్ట్రంలో అసంఘటిత కార్మికులకు ఏడాదిన్నరగా బీమా పరిహారం చెల్లింపులు నిలిచిపోయాయి.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
గురువారం 05-02-2026

# సిమెంట్ రోడ్డు పరిశీలన



**బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 4:**
బండిఆత్మకూరు లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను బుధవారం పంచాయితీ రాజ్ అధికారులు పరిశీలించారు. డి ఈ అయాజ్, ఏ ఈ బెంకటరాముడు తదితరులు జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. డ్రైనేజి కాలువలకంటే సిమెంట్ రోడ్డు ఎత్తుగా ఉందని సిమెంట్ రోడ్డుకు సమానంగా డ్రైనేజి కాలువలను పెంచాలని సూచించారు. సిమెంట్ రోడ్డు నాణ్యతా ప్రమాణలతో నిర్మించాలని, రోడ్డు పనులను నిత్యం పరిశీలిస్తూ ఉండాలని ఇంజినీరింగ్ సచివాలయ సిబ్బందిని పంచాయతీ శాఖఅధికారులు ఆదేశించారు.

# ఓంకారం దేవస్థానంకు ఆర్థిక సహాయం

**-అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు.**



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
బండిఆత్మకూరు మండలం నందు గల పురాతన శివాలయం అయిన ఓంకారం దేవస్థానంకు మహా శివరాత్రి ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, స్థానిక మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి, బండి ఆత్మకూరు మండలం యూనిట్ ఇంచార్జి మరియు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ చైర్మెన్ అయిన చెన్నారెడ్డి కి అందజేయటం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ మెంబెర్ దస్తగిరి మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి పేరు పెట్టాలని కేంద్ర మంత్రి కి ఎంపీ డాక్టర్ బైరెడ్డి వినతి

**పల్లె వెలుగు న్యూఢిల్లీ.**


ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని కేంద్రమంత్రికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతిపత్రం అందజేశారు. ఈనెల 22న జరిగే భారత స్వాతంత్ర్య తొలి పోరాట వీరుడైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి సందర్భంగా, ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా అనే పేరును అధికారికంగా ప్రకటించాలని బుధవారం న్యూ ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు ను కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు ఎదురు నిలబడి ప్రాణాలర్పించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి త్యాగానికి ఇదే నిజమైన నివాళి అని కేంద్ర మంత్రికి వివరించారు.

## జన బాట కార్యక్రమం లో విద్యుత్ అధికారులు

**దొర్నిపాడు ఫిబ్రవరి 3 పల్లె వెలుగు న్యూస్**


దొర్నిపాడుమండలంలోని గుండుపాపల గ్రామంలో మంగళవారం విద్యుత్తు అధికారులు సిబ్బంది జన బాట కార్యక్రమం నిర్వహించారు, జన బాట కార్యక్రమంలో సుధాకర్ కుమార్, పాల్గొన్నారు, ఎస్సీ మరియు విద్యుత్ సిబ్బంది గ్రామమంతా తిరిగి విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని అధికారులకు ఆశించారు, మరియు గ్రామ సర్పంచ్ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రోడ్లపై ‘ఆటో‘ వికృత చేష్టలు-ముగ్గురు ‘వేగ‘గాళ్ల ఆట కట్టించిన పోలీసులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
రహదారిపై వాహనం నడపడం అంటే బాధ్యత.. కానీ కొందరు ఆకతాయిలకు అది ఒక ఆటైపోయింది. తమ ప్రాణాలకే కాదు, పక్కన వెళ్లే సామాన్యుల ప్రాణాలకు కూడా ముప్పు తెస్తూ ఆటోలతో విన్యాసాలు చేసిన ముగ్గురు యువకులకు కర్నూలు పోలీసులు చుక్కలు చూపించారు. సోషల్ మీడియాలో ‘లైక్స్‘ కోసం రోడ్లపై నరకం చూపించిన ఆ కిలాడీ డ్రైవర్లను కటకటాల్లోకి నెట్టారు. ఏం జరిగిందంటే? ఫిబ్రవరి 1వ తేదీ సాయంత్రం జాతీయ రహదారి-44పై పంచలింగాల వద్ద ముగ్గురు యువకులు ముక్కుపచ్చలారని రీతిలో ఆటోలతో హల్‌చల్ చేశారు. ఆటోను ఒక చక్రంపై లేపుతూ, అతి వేగంతో ఇతర వాహనదారులను బెంబేలెత్తించారు. ఆ విన్యాసాలను వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో అప్లోడ్ చేయడంతో అవి కాస్త వైరల్ అయ్యాయి. పోలీసుల పంజా: ఈ ఉన్మాదపు డ్రైవింగ్ దృశ్యాలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఎస్పీ బాబు ప్రసాద్ దృష్టికి వెళ్లడంతో వారు



వెంటనే సీరియస్ అయ్యారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి, వీడియోల ఆధారంగా గాలించి కేవలం 10 గంటల్లోనే ముగ్గురిని వేటాడి పట్టుకున్నారు. అరెస్టయిన వారిలో శివ, బాబీ, అఖిల్ అనే ముగ్గురు ఆటో డ్రైవర్లు ఉన్నారు. వారి ఆటోలను కూడా పోలీసులు సీజ్ చేశారు. అతి చేస్తే అడ్రస్ గల్లంతే! “రోడ్లపై ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదు“ అని పోలీసు అధికారులు గట్టిగా హెచ్చరించారు. వీరు చేసే విన్యాసాల వల్ల వెనుక



వచ్చే వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని, ఇలాంటి వారిపై కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, వీరి తల్లిదండ్రులను పిలిపించి పోలీస్ స్టైల్లో కౌన్సెలింగ్ ఇచ్చారు. హెచ్చరిక: రీల్స్ కోసమో, సరదా కోసమో రోడ్లపై విన్యాసాలు చేస్తే జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందని, డ్రైవింగ్ లైసెన్సులు కూడా శాశ్వతంగా రద్దవుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# ఏ.ఆర్ సిబ్బంది పట్టుదలతో మొబిలైజేషన్ కార్యాక్రమం విజయవంతం చెయ్యడం చాలా సంతోషించవలసిన విషయం



**-సిబ్బంది అందరూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి.**
**-వృత్తి నైపుణ్యం పెంచుకొని చట్టపరంగా విధులు నిర్వహించాలి.**
**-జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లా సాయుధ పోలీసు బలగాలు ఏర్పాటు చేసిన “మొబిలైజేషన్ “ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జిల్లా సాయుధ బలగాలనుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం పెరేడ్ కమాండర్ బాబు గారు కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకోవడం జరిగింది.జిల్లా ఎస్పీ అనుమతితో సాయుధ బలగాలు కవాతు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కార్యాక్రమంలో పాల్గొన్న కానిస్టేబుల్ నుండి ఆఫీసర్ అందరినీ జిల్లా ఎస్పీ అబినందించారు.మొబలైజేషన్ కార్యక్రమం అనేది ఒక రీఫ్రెష్మెంట్ కోర్స్ లాంటిదని



మీదైనందిన విధులలో మెరుగుపరుచుకునేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.సమాజంలో,చట్ట పరిదిలో జరుగుచున్న మార్పులు శాంతిభద్రతలో కొత్తగా తలెత్తే సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలి.పోలీస్ ఉద్యోగం అనేది ఒక ప్రత్యేకమైనదని అంతేకాక ప్రమాదంతో కూడుకున్నదని విధులు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరూ మనల్ని గమనిస్తుంటారు కావున జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. మీరు నిర్వహించే విధులలో అనగా ఎస్కార్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటీ, పికెట్ డ్యూటీ,బందోబస్తు విధులు, పి ఎస్ ఐ విధులు, మాబ్ కంట్రోల్ ఇలా ఎలాంటి విధులు నిర్వహించిన చట్టానికిలోబడి జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే అది మీ ఉద్యోగాన్ని మరియు జీవితాన్ని ప్రమాదంలోకి తీసుకువెళ్లే అవకాశం ఉంటుంది. మీరందరూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మీకుటుంబాన్ని మీవ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకొంటూ విధులు నిర్వహించాలన్నారు. ఈ మొబిలైజేషన్ లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు.





సాయుధ పోలీసు బలగాలు,బి.డి టిమ్, ప్రిజనర్స్ ఎస్కార్ట్, స్పెషల్ పార్టీ,పి ఎస్ ఒ లు, డ్రైవర్స్, తదితర సిబ్బంది తమకు కేటాయించిన విధుల్లో నైపుణ్యాన్ని పలు మెళకువలు అదికారుల ద్వారా నేర్చుకోవడం జరిగింది. పోలీసు సిబ్బంది సంక్షేమంలో జిల్లా పోలీసు శాఖ అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని,వృత్తి పరంగా ఏదైనా సమస్య ఉంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎం ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా, సూర్య మౌళి ,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో న్యూట్రీషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి

**ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-7 కింద మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి.**
**ఫిబ్రవరి 10వ తేదీలోపు బిల్లుల అప్లోడింగ్ పూర్తి చేయాలి.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
పిఎం శ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా న్యూట్రీషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో, పిఎం శ్రీ పాఠశాలల్లో 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫేజ్1, ఫేజ్2, ఫేజ్7 కింద మంజూరైన పనుల పురోగతిపై ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఓ జనార్ధన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానంద రాజు, సమగ్ర శిక్ష ఈఈ సంపత్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు విడుదల చేస్తోందన్నారు. అందుకు



అనుగుణంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. ఫేజ్1 పనులకు సంబంధించి ఇంకా రూ.9.53 లక్షల మేర వ్యయం చేయాల్సి ఉందని, ఆ నిధులతో పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న న్యూట్రీషన్ గార్డెన్లు, మరుగుదొడ్లు, వర్షపు నీటి సంరక్షణ (రెయిన్ హార్వెస్టింగ్) తదితర పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫేజ్2 కింద మొత్తం 24 పనులకు మంజూరు చేయగా, కెమిస్ట్రీ ల్యాబ్, కంప్యూటర్ రూమ్, లైబ్రరీ, బయాలజీ ల్యాబ్ వంటి సదుపాయాలకు సంబంధించి ఇంకా రూ.2 కోట్ల 30 లక్షల వ్యయం చేయాల్సి ఉందన్నారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తైన అనంతరం పాఠశాలకు అవసరమైన ప్రత్యామ్నాయ వసతుల కల్పనకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు




ఈఆఫీస్ ద్వారా ఫైల్ సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా ఫిబ్రవరి 10వ తేదీలోపు బిల్లుల అప్లోడింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో బిల్లులు అప్లోడ్ చేసే అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫేజ్7 కింద 21 పనులకు మంజూరు చేయగా, వాటి కోసం రూ.2.14 కోట్ల నిధులు కేటాయించారని, అందులో భాగంగా రూ.50 లక్షల మేర వ్యయం చేసేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.జిల్లాలోని 44 పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మూడు విడతలుగా పనులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఫేజ్3 కింద మంజూరైన నాలుగు పాఠశాలలను మినహాయించి, మిగిలిన 40 పాఠశాలల్లో చేపట్టిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# గిరిజనుల గోడు అధికారులకు పట్టాదా








-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.
-చెంచు గిరిజనుల పట్ల హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం.
-ఇళ్ల నిర్మాణ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని నంద్యాల హౌసింగ్ కార్యాలయం వద్ద పాణ్యం చెంచు మహిళలు ఆందోళన.
-పట్టించుకోని ఐటిడిఏ అధికారులు..
-బిల్లులు మంజూరయ్యే వరకు కార్యాలయం వద్ద నిరాహార దీక్షకు సిద్ధమవుతాం.
-జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నారాయణమ్మ, నాగశేషులు అధికారులకు హెచ్చరిక.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
అట్టడుగున నివసిస్తున్న పాణ్యం చెంచు ప్రజల గోడు హౌసింగ్ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ వారిపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నారాయణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కట్టుకున్న ఇళ్ల నిర్మాణ హౌసింగ్ బిల్లులు మంజూరు కాకపోవడంతో బుధవారం నంద్యాల హౌసింగ్ కార్యాలయం వద్ద పాణ్యం చెంచు మహిళలు బైఠాయించి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ వారికి మద్దతుగా నిలిచారు. సందర్భంగా రాజు నాయక్, నారాయణమ్మ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాణ్యం చెంచు కాలనీలో ప్రభుత్వం 175 మందికి ఇల్లు మంజూరు చేసింది. వీరిలో కొందరు ఇల్లు దాదాపు పూర్తి చేసుకున్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కొక్క ఇంటికి నాలుగు దఫాలుగా హౌసింగ్ అధికారులు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అయితే 45 మంది లబ్ధిదారులకు మాత్రమే కొంత బిల్లులు మంజూరయ్యాయి. మిగతా వారికి బిల్లులు చెల్లించకపోవడంతో గిరిజనులు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో పునాదులు అయిపోయిన తర్వాత నుంచి వరుస బిల్లులు చెల్లిస్తున్నారని నంద్యాల జిల్లాలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని మహిళలు ధ్వజమెత్తారు. పూట గడవక అవస్థలు పడుతున్న గిరిజనుల పైన అధికారులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారన్నారు. అప్పులు చేసి ఇల్లు కట్టుకున్న వారికి నేటికి ఒక పైసా డబ్బులు పడకపోవడంతో అయోమయంలో ఉన్నారన్నారు. ఇల్లులు పూర్తికాక ఒకవైపు అప్పులు మరోవైపు బిల్లులు రాక ..మరోవైపు రాత్రి వేళలో పాములు, తేళ్ల, మధ్యన నిద్రిస్తున్నారని అన్నారు. ఐ టి డి ఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కనీసం ఒక్కసారైనా చెంచు కాలనీకి వచ్చి పర్యవేక్షణ చేకపోవడం దారుణం అన్నారు. ఉన్న గుడిసెలు తీసేసి ఇల్లు నిర్మాణం చేస్తున్న చోటే తలదాచుకోవాల్సిన పరిస్థితి పాణ్యం చెంచు ప్రజల దుస్థితి ఉందన్నారు. బిల్లులు మంజూరు చేయకపోతే హౌసింగ్ కార్యాలయం వద్దనే వంట వార్పు ఏర్పాటు చేసి ఉండాల్సి వస్తుందన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనే శ్రీరామరక్ష: మంత్రి టీజీ భరత్







మొదటి పేజీ తరువాయి
నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం క్యాన్సర్ అవగాహన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. భయం వద్దు.. జాగ్రత్తే ముఖ్యం: ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజలు భయపడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "నేటి కాలంలో క్యాన్సర్ అంటే మరణం కాదు.. సరైన సమయంలో చికిత్స అందితే ఒక్క ఇంజెక్షన్‌తో కూడా నయం చేసే స్థాయికి వైద్యరంగం ఎదిగింది" అని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, నిత్యం వ్యాయామం ద్వారా వ్యాధులను దూరం పెట్టవచ్చని, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్య పరీక్షల విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని కోరారు. కార్మికుల పిల్లలకు ఉచిత టీకాలు: నగర స్వచ్ఛతలో భాగస్వాములైన కార్మికుల పిల్లల (9-14 ఏళ్లు) ఆరోగ్యం కోసం బచ్చు జానకిరాం ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషకరమని మంత్రి కొనియాడారు. ఒక్కొక్కటి రూ.2,500 విలువైన హెచ్‌పీవీ (హ్యూ) క్యాన్సర్ నిరోధక టీకాలను ఉచితంగా అందించడం వారి సామాజిక బాధ్యతకు నిదర్శనమన్నారు. నగరాన్ని టాప్-5లో నిలుపుతాం: మేయర్, కమిషనర్. మేయర్ మాట్లాడుతూ.. మంత్రి టి.జి.భరత్ నాయకత్వంలో కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో టాప్-5 స్థానంలో నిలబెడతామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమానికి తాము పెద్దపీట వేస్తున్నామని, ఫౌండేషన్ సహకారం అభినందనీయమన్నారు. సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు: బచ్చు జానకిరాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.రవీంద్ర బాబు, బి.సాయివాణి మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా ఈ టీకా కార్యక్రమాన్ని చేపట్టామని, మొదటి డోస్ వేసిన ఆరు నెలల తర్వాత రెండో డోస్ కూడా ఉచితంగా వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్‌సింగ్ మరియు మున్సిపల్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# త్వరలో ప్రారంభమయ్యే రెడ్ క్రాస్ జన ఔషది మెడికల్ షాప్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల జిల్లా ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన మందులను అందించాలనే లక్ష్యంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించనున్న ప్రధానమంత్రి జన ఔషది మెడికల్ షాప్ రూమును బుధవారం జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ జి. రాజకుమారి పరిశీలించారు. త్వరలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రారంభించబోయే మెడికల్ షాపుకు సంబంధించి కావలసిన సామాగ్రి ను, పనులను సమీక్షించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాణ్యమైన మందులను తక్కువ ధరకే ప్రతి ఒక్కరికి అందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి జన ఔషధీ మెడికల్ షాపులను ప్రారంభిస్తున్నారని అందులో భాగంగా నంద్యాల ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా సెక్రెటరీ మరియు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జిలాని భాష, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ డీఎఫ్ఓ సమీ, ఫార్మసిస్టు ఇంద్రజ, మున్సిపల్ ఇంజనీర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి ,అక్రమాలకు నిలయంగా మారింది: ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

పల్లె వెలుగు
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిని మరిచి అవినీతిని,అక్రమాలను పెంపొందిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన 39,41 వార్డుల్లో అభ్యర్థుల తరుపున బుధవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో సూర్యాపేట పట్టణం వేల కోట్ల రూపాయలతో ఎంతో అభివృద్ధి జరిగిందని చెప్పారు. ఇప్పుడు ఆ అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ అట్టి డబ్బుతో జల్సాలు చేస్తున్నారు తప్ప ప్రజలకు చేసినది ఏమీ లేదని విమర్శించారు.అందుకోసం మరోసారి సూర్యాపేట పట్టణం అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరాలని పిలుపునిచ్చారు.



# యువతకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

-అలిస్ ఒలంపిక్ క్యారమ్స్ అకాడమీని ప్రారంభించిన బిఎస్పి జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
విద్యార్థులు, యువకులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని బిఎస్పి జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న యుకాన్ షాపి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన 'అలిస్ ఒలంపిక్ క్యారమ్స్' కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. నగరంలో యువత కోసం షేక్ సాదిక్ అలీ గారు ప్రత్యేకంగా క్యారమ్స్ అకాడమీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ అకాడమీ ద్వారా పిల్లలకు క్యారమ్స్, చెస్ వంటి క్రీడలలో శిక్షణ ఇచ్చి, పోటీలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారు చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.(అనంతరం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కూడా క్రీడలకు మరియు క్రీడాకారులకు తగిన ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు షేక్ సాదిక్ అలీ, పలువురు యువకులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అదాని మీటర్లు



బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 4:
విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అదాని కంపెనీ కి చెందిన మీటర్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బండిఆత్మకూరు లోని 100కేవీ, 63కేవీ ట్రాన్స్ఫార్మర్ల వద్ద బుధవారం నాటి నుండి ఈ మీటర్లను బిగిస్తున్నారు. ఈ మీటర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ చౌర్యాన్ని సులభంగా గుర్తించ వచ్చునని పేర్కొంటున్నారు. ప్రతి నెలా విద్యుత్ రీడర్లు వినియోగదారులకు సంబందించిన మీటర్లకు రీడింగ్ తీస్తారు. గ్రామంలోని మొత్తము మీటర్లకు సంబందించిన విద్యుత్ బిల్లులను చెల్లించిన తర్వాత మొత్తం రీడింగ్ ను ఆయా ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏర్పాటు చేసిన అదాని మీటర్లతో పోల్చి చూస్తారు. అదాని మీటర్ లో కంటే రీడింగ్ ల లోడ్ తక్కువ గా వస్తే ఆ ప్రాంతంలో విద్యుత్ చౌర్యం జరిగిందని గుర్తించి తదుపరి చర్యలు తీసుకుంటారు. మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న 100కేవీ, 63కేవీ ట్రాన్స్ఫర్ ల వద్ద అదాని మీటర్లను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంటూవుంది.

# సోలార్ షాక్ తో ఝూర్ఖండ్ వ్యక్తికి గాయాలు

మహానంది, పల్లె వెలుగు
మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి గ్రామ సమీపంలో ఝూర్ఖండ్ కు చెందిన సనత్ అనే వ్యక్తికి ప్రమాదవశాత్తు సోలార్ తీగలు తగలడంతో తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. బుధవారం గ్రామ సమీపంలోని బగ్గిరోడ్డు వద్ద గాయాలతో నడుచుకుంటూ వస్తుండగా అతని స్థానికులు గమనించారు. పొట్ట,కాలు, చేతి వేళ్లు భాగాలు తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విద్యుత్తు మీటర్ రీడర్స్ వర్కర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి ఏఐటీయూసీ

-రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి పై నంద్యాలలో ఏఐటీయూసీ ధర్నా.




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ మీటర్ రీడర్స్ వేలాదిమంది గత అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని వారికి విద్యుత్ శాఖలో వేరే విభాగాల్లో ప్రత్యామ్నాయ ఉద్యోగ ఉపాధి చూపించకుండా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా తొలగించడం తీవ్ర అన్యాయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఏఐటియుసి జిల్లా నాయకులు మురళీధర్ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమన శ్రీనివాసులు డి. శ్రీనివాసులు ఆగ్రహించారు. బుధవారం నంద్యాల పట్టణంలో విజయవాడ ధర్నా చౌక్ లో ఆరు రోజులుగా నిరసన ధర్నా చేస్తున్న విద్యుత్ మీటర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఆరు రోజులుగా విజయవాడ ధర్నా చౌక్ లో రాత్రి పగలు అక్కడే ఉండి నడిరోడ్డు మీద చలి ఎండ లెక్కచేయక విపరీతమైన దోమలు ఉన్నా సరే నడిరోడ్డు మీద రాత్రి పడుకొని తమ గోడు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిన రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి సమస్యలు పరిష్కరించేందుకు చలించకపోవడం తీవ్ర అన్యామని సంబంధిత అధికారులు కూడా నిర్లక్ష్యంగా ఉండడం రాష్ట్ర ప్రభుత్వ ఇంటెలిజెన్సీ ఈ రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు పాలకులకు తెలియజేసిన వేలాదమంది కార్మిక ఉపాధి పై పుట్టగొట్టి వారు చేసే ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన పట్ల చర్యలు చేపట్టకపోవడం ఎంత నిర్లక్ష్యము అర్థమవుతుందని అన్నారు .ఇప్పటికైనా విద్యుత్ మీటర్ రీడర్ సమస్యను పరిష్కరించకపోతే వారి ని విధుల్లోకి తీసుకోకపోతే ఈ రాష్ట్రంలో ఏఐటియుసి ప్రత్యక్ష పోరాటం లోకి దిగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్‌పై విజయం సాధ్యం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అవగాహన కార్యక్రమం



బద్వేల్, ఫిబ్రవరి 4( పల్లె వెలుగు)

క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ తెలిపారు. (04-02-2026) న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేందర్ నగర్, కోట వీధి పట్టణ గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థినీ విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలు, వ్యాప్తి చెందే విధానం, స్క్రీనింగ్ ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాల్సిన అవసరంపై వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించి అవగాహన పెంచారు. కార్యక్రమం అనంతరం మున్సిపాలిటీ ప్రధాన వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి, క్యాన్సర్ నివారణపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌమ్య, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టీ. నర్సింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ రావు, శ్రీరాములయ్య, మెడో కేర్ క్యాన్సర్ కేర్ ఎగ్జిక్యూటివ్ శివరాం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు.

# ఆందోళనలో పశు పోషకులు

పల్లె వెలుగు



ఇటీవల దేశాన్ని కుదిపేసిన లంపిస్కిన్ వ్యాధి మండలంలోని పలు గ్రామాల్లో విస్తరిస్తూ తెల్ల పశువులను పాకింది. ఏలూరు రూరల్ మండలంలో 20కి పైగా ఆవులు ఈ వ్యాధి బారిన పడినట్టు సమాచారం. వేల రూపాయలు ఖర్చు చేసి మందులు తెచ్చి వాడినా ప్రయోజనం లేకపోగా రోజుల వ్యవధిలోనే మృత్యువాత పడుతున్నాయి.

# యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల నాయకుల పైన కిడ్నాపులు,దాడులా

పోరుమామిళ్ల ఫిబ్రవరి 4 (పల్లె వెలుగు)

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాలా సుమంత్, వీరపోగు రవి. విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిరసన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాలా సుమంత్, వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోదులను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ సిస్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యుల తీరు మారకపోవడంతో ఈరోజు తిరుపతి కలెక్టరేట్ కార్లయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేస్తున్న నాయకులను వారి దీవచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణం అన్నారు మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు.. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబే పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు.. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూనివర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారంలోకి వచ్చి విద్యాశాఖ



మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు ప్రైవేట్ యూనివర్సిటీ లోపాలు అక్రమాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు.తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఈ సంఘటన పైన తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత గారిని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల్ నాయకులు కౌశిక్, బన్నీ, రఘు, సన్నీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ప్రజల మనిషి మన చంద్రబాబు

-ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

దొర్నిపాడు ఫిబ్రవరి 4 పల్లె వెలుగు న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు బాంధవుడు ప్రజల మనిషి అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు, బుధవారం మండల కేంద్రమైన దొర్నిపాడు కేసీ కెనాల్ 24వ బ్లాక్ వద్ద నీటి లెవెల్స్ పరిశీలించారు,గత ప్రభుత్వంలో అడుగు నీరు అందక రైతులు చాలా ఇబ్బందులకుగురిఅయ్యారు కానీమా టిడిపి ప్రభుత్వంలో అలా కాదని ఇప్పుడు కూడా చివరి ఆయకట్టు వరకు రైతులకు నీరు పుష్కలంగా అందుతుందని ఆమె అన్నారు, గత వైసిపిప్రభుత్వంలో నీటి కోసం మేము, రైతులు కష్టాలు పడ్డామన్నారు,ఇలా ఈరోజు పుష్కలంగా పారుతున్న నీరుని చూస్తుంటే కష్టాలన్నీ మరచిపోయి ఆనందంగా ఉన్నామన్నారు, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుణజ లతో ఔూ లతో మీటింగ్ పెట్టుకుని వారి సమస్యల గురించి మాట్లాడడం జరుగుతుంది అన్నారు,గత ప్రభుత్వంలో మీరు ఎప్పుడైనా ఔూ లతో మీటింగ్ పెట్టుకుని మాట్లాడరా వారి సమస్యలు విన్నారా అనిఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రశ్నించారు, వైసిపి వాళ్ళు పిచ్చి పట్టినట్టు మాట్లాడుతుచంద్రబాబు నాయుడువయసుకు కూడా విలువ ఇవ్వకుండా, జగన్మోహన్ రెడ్డి ఏం చెప్తే అది మాట్లాడే పనిగా పెట్టుకొని వైసిపి నాయకులు మాట్లాడుతున్నారన్నారు, ఈరోజు చంద్రబాబు నాయుడు లేకుంటే రాయలసీమకు ఇలా నీరు వచ్చేదా ముఖ్యంగా ముచ్చుమరి లేకపోతే మన పరిస్థితి ఏంది అని ప్రశ్నించారు, గత ప్రభుత్వంలో పోలవరం అంటే అర్థం తెలియని వాడు కూడా మంత్రిగా పనిచేశారు,చంద్రబాబు నాయుడుప్రజల మనిషి



రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను వినే ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడుఅని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డి సిచైర్మన్లు ప్రసాద్ రెడ్డి, వెంకటస్వామి , నీటి సంఘం చైర్మన్ లు,శీను ,నాయుడు, టిడిపి నాయకులు జాఫర్ రెడ్డి, సత్యం, హుస్సేనీ మహేశ్వర్ రెడ్డి, తిమ్మరాజు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు,

# నంద్యాల జిల్లాలో తొలి మహిళా హెవీ వెహికల్ డ్రైవర్‌గా లక్ష్మీదేవి

-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందనలు.

పల్లె వెలుగు నంద్యాల.

నంద్యాల జిల్లాలో హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తొలి మహిళగా అరుదైన ఘనత సాధించిన లక్ష్మీదేవిని జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హృదయపూర్వకంగా అభినందించారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో ఆమె సాధించిన ఈ విశిష్ట విజయాన్ని కలెక్టర్ కొనియాడుతూ, ఇది జిల్లాలోని మహిళలకు గర్వకారణమని తెలిపారు. సాధారణంగా ఆటో నడిపే స్థాయి నుంచి ప్రారంభించి, పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన లక్ష్మీదేవి లారీ, బస్సు వంటి భారీ వాహనాలను నడిపే శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌ను పొందారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రంగమైనా మహిళలు వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందడుగు వేస్తే, విజయాన్ని సాధించగలరనే విషయానికి లక్ష్మీదేవి ఉదాహరణ అని అన్నారు. ఆమె సాధించిన ఈ విజయం ఎంతోమంది మహిళలకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది” అని అన్నారు. పురుషాధిక్యంగా భావించే హెవీ వెహికల్ డ్రైవింగ్ రంగంలో మహిళలు కూడా ప్రతిభతో ముందుకు రావచ్చని లక్ష్మీదేవి నిరూపించారని కలెక్టర్ తెలిపారు. మహిళల సాధికారతకు ఇలాంటి విజయాలు



దోహదపడతాయని, భవిష్యత్తులో మరింత మంది మహిళలు ఇలాంటి రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. లక్ష్మీదేవి ధైర్యం, పట్టుదల, కష్టపడే తత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా యంత్రాంగం పేర్కొంది.

# గడివేముల లో క్యాన్సర్ డే గురించి ర్యాలీ కార్యక్రమం

పల్లె వెలుగు దినపత్రిక గడివేముల



గడివేముల లోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో వరల్డ్ క్యాన్సర్ డే కార్యక్రమం నిర్వహణ ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం రామేశ్వరరావు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు. వరల్డ్ క్యాన్సల్ డే గురించి మాట్లాడుతూ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి గురించి అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది ఫిబ్రవరి 4న వరల్డ్ క్యాన్సర్ డే జరుపుకుంటారు. క్యాన్సర్ మరణాలలో ఎక్కువ భాగం జీవనశైలి ఆహారపు అలవాట్లతో ముడిపడి ఉంటుంది. చాలా క్యాన్సర్లలో ప్రారంభ లక్షణాలు కనిపించవు. అందువల్ల క్యాన్సర్ కోసం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అన్ని రకాల క్యాన్సర్స్ కూడా వేగంగా పెరుగుతున్నాయి. అన్ని రకాల క్యాన్సర్స్ ప్రమాదకరమైనవి అయితే కొన్ని క్యాన్సర్లను సరైన సమయంలో గుర్తించి సరైన ప్రథమ చికిత్స పొందుతే ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేశారు. పాఠశాల ఏవో శ్రీ ఎం బీఎన్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ క్యాన్సర్ కణాలు శరీరంలోని ఇతర భాగాలకు వేగంగా వ్యాపించే వ్యాధి. క్యాన్సర్ కణాలు శరీరంలో గడ్డలను ఏర్పరుస్తాయి చుట్టుపక్కల ఆరోగ్యకరమైన కణజాలాన్ని గణనీయంగా దెబ్బ తీస్తాయి. క్యాన్సర్ వచ్చినప్పుడు శరీరంలోని కొన్ని లక్షణాలు ఈ విధంగా ఉంటాయి శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు ఏర్పడడం, ఉన్నట్టుండి బరువు తగ్గడం, చిన్నచిన్న పనులకు అలసట బలహీనత రావడం, చర్మం లో మార్పులు, పుండ్లు మానక పోవడం, జుట్టు ఎక్కువగా రాలిపోవడం. ఈ లక్షణాలు కనిపించినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని సూచించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం కొరకు ర్యాలీ జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలి

**-ఉత్పాదన, సేవా రంగాల్లో 07 యూనిట్లకు రూ.34.30 లక్షల రాయితీలకు కమిటీ ఆమోదం.**

**-జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంపుకు ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు కీలకం.**

**-కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో లక్ష్య సాధన దిశగా చర్యలు.**

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల అనుమతులకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సమర్పించే దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి, జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఈ పి సి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 491 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 474 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 17 దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 07 పరిశ్రమల యూనిట్లకు రూ.34.30 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ( పి ఎం ఈ జి పి) కింద జిల్లాలో 368 దరఖాస్తులు అందగా, వాటిలో 99 దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జి డి పి) పెంపులో భాగంగా ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పి ఎం ఎఫ్ ఎం ఈ) కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, మహిళా పొదుపు సంఘాలకు ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం వరకు, గరిష్టంగా రూ.10 లక్షల సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 52 దరఖాస్తులను బ్యాంకులకు పంపగా, 27 దరఖాస్తులకు రుణాలు మంజూరు కావడం జరుగుతోందన్నారు. జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే స్థానిక ఆహార ఉత్పత్తులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అలాగే రోజా, జాస్మిన్ వంటి పూల సాగు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో సుగంధ ద్రవ్యాల తయారీ కేంద్రాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్ర అటుకులు, నల్ల అటుకులు, మరమరాలు, మసాలా మరమరాలు, పచ్చిమిర్చి తొడిమ తీసే యూనిట్ల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టాలని మెప్మా పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలిరండి

**-స్పర్శ దర్శనం, అభిషేకాలు, ఆర్జిత సేవలు నిలుపుదల**

**-భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు**

**-రుద్రగుండం పుష్కరిణిలో స్నానాలకు అనుమతి లేదు**

**-ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి.**






మహానంది పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు తరలిరావాలని ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం దేవస్థానం కార్యాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన, గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీన శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారు నంద్యాలలో ఉన్న బ్రహ్మనందీశ్వర స్వామి అమ్మవార్లను ఉత్సవాలకు ఆహ్వానించేందుకు వెలుతారన్నారు. 12న తిరిగి మహానందికి చేరుకుంటారన్నారు. 13వ తేదీన సాయంత్రం 6 గంటలకు యాగశాల ప్రవేశం, సకల దేవతల ఆహ్వానం కోసం ధ్వజారోహణం , మయూర వాహనం పై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 14న ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం సింహ వాహనంపై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 15న మహాశివరాత్రి జాగరణ సందర్భంగా రాత్రి 10:00 నుంచి లింగోద్భావ కాలంలో మహా రుద్రాభిషేకం, తెల్లవారుజామున 3 గంటలకు స్వామి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తా మన్నారు. 16న ఉదయం నుంచి దీక్ష హోమాలు రాత్రి పుష్ప పల్లకి సేవ, 17న మధ్యాహ్నం 3గంటల నుంచి వైభవంగా రథోత్సవం జరుగుతుందన్నారు. 18న ధ్వజ అవరోహణం, శివ దీక్ష విరమణ, మహా పూర్ణాహుతి, రాత్రి తెప్పోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉత్సవాల సమయంలో భక్తులతో స్పర్శ దర్శనం, అభిషేకాలు, ఆర్జిత సేవలు నిలుపుదల చేస్తున్నట్లు వివరించారు. రుద్రగుండం పుష్కరిణిలో స్నానాలకు అనుమతి లేదన్నారు. ఈ మహోత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఉత్సవాల ప్రత్యేక అధికారి నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర రెడ్డి, నీలకంఠేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,వేద పండితులు రవిశంకర అవధాని, శాంతారామ్ భట్, నాగేశ్వర శర్మ, హనుమంతరాయ శర్మ, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం కార్డు మార్పు చేసి నగదు డ్రా చేసిన మోసం చేసిన నిందితుడి అరెస్టు మరియు మొత్తం నగదు మొత్తం స్వాధీనం



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు, నంద్యాల ఎస్ డి పి ఓ మందా జావళి ఆల్ఫోన్స్ పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా, నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ మరియు సి సి ఎస్ సిబ్బంది సంయుక్తంగా పని చేసి, ఏటీఎం కార్డ్ మార్చి నగదు ని డ్రా చేసి మోసానికి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి మొత్తం నగదు అయిన 1,20,000/- స్వాధీనము చేసుకోడమయినది. నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస సెంటర్ లో ఉన్న ఎస్బిఐ ఎటీఎం వద్ద, 29.01.2026 వ తేదీ ఉదయం సుమారు 11.45 గంటల సమయంలో, నంద్యాల టౌన్ విసి కాలనీకి చెందిన దద్దానాల సుబ్బారాయుడు (67 సంవత్సరాలు) అనే వ్యక్తి పాస్‌బుక్ ప్రింటింగ్ కోసం బ్యాంకుకు వచ్చిన సందర్భంలో, ఒక గుర్తు తెలియని వ్యక్తి అతని వద్దకు వెళ్లి “ఇక్కడ ప్రింట్ రావడం లేదు, ఏటీఎం లో రూ.1,000/- తీసుకుంటే ప్రింట్ వస్తుంది” అని నమ్మబలికాడు. అనంతరం అతనిని ఏటీఎం లోనికి తీసుకెళ్లి, అతని ఏటీఎం కార్డును తీసుకొని రూ.1,000/- డ్రా చేసి ఇచ్చి, తిరిగి ఇవ్వాల్సిన అసలైన కార్డు స్థానంలో పని చేయని మరో ఏటీఎం కార్డును ఇచ్చి, బాధితుని ఖాతాలో ఉన్న రూ.1,24 ,000/- నగదును డ్రా చేసినాడు. ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపట్టగా, ఈ రోజు అనగా 04.02.2026 వ తేదీ ఉదయం 11.30 గంటలకు, నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ఎదుట పండ్ల బండ్ల వద్ద దండన్న సిద్ధేష్ ఏ సిద్ధు, వయస్సు : 35 సంవత్సరాలు, తండ్రి : లేట్ చంద్ర రెడ్డి, చిరునామా : ఇంటి నంబర్.6-54, కృష్ణాపురం గ్రామం, వెల్దుర్తి మండలం, కర్నూలు జిల్లా, అను వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.1,20,000/- నగదును రికవరీ చేయడమైనది. నిందితుడి నేర విధానం (ఎం ఓ): నిందితుడు గత సుమారు 15 సంవత్సరాలుగా, ఏటీఎం ల వద్దకు వచ్చే వృద్ధులు, అమాయకులు, చదువురాని వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని, వారికి నమ్మకం కలిగే విధంగా మాట్లాడి, వారి ఏటీఎం పిన్ నెంబర్ తెలుసుకొని, కావలసిన మొత్తాన్ని డ్రా చేసి ఇచ్చి, వారి అసలైన ఏటీఎం కార్డు స్థానంలో తన వద్ద ఉన్న పని చేయని ఏటీఎం కార్డును ఇచ్చి మోసం చేయడం అతని అలవాటు. అనంతరం అసలైన ఏటీఎం కార్డు ద్వారా ఏటీఎం లలో మరియు పెట్రోల్ బంకు, షాపులలో నగదు డ్రా చేసేవాడు. ఇతనిపై గతంలో కర్నూలు, ఆదోని, అనంతపురం, చిత్తూరు, కడప, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో మొత్తం 18 కేసులు నమోదై అయినవి. ఈ కేసు నమోదు అయిన వారం రోజుల్లో ఛేదించిన నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేశ్ మరియు వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు సూచన : ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు గుర్తు తెలియని వ్యక్తులకి మీ ఏటీఎం కార్డును ఇతరులకు ఇవ్వవద్దు. మీ పిన్ నెంబర్ ఎవరికి చెప్పవద్దు. ఇతరులు చూసే విధంగా పిన్ ఎంటర్ చేసి డబ్బులు డ్రా చేయవద్దు. ఎవరైనా సహాయం చేస్తామని చెప్పినా అప్రమత్తంగా ఉండండి గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం మరియు బ్యాంకు లవద్ద కనిపిస్తే వెంటనే 100,112 లేదా దగ్గర లో ఉన్న పోలీస్ లకి తెలియజేసి మోసాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



మహానంది పల్లె వెలుగు
మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 13వ తేదీ నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని దేవస్థానం అధికారులు ఆహ్వానించారు. బుధవారం వేల్పనూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి వెళ్ళి మహానందీశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేసి ఆహ్వానించారు. అనంతరం వేద పండితులు, అర్చకులు వేద ఆశీర్వచనాలు చేసి, స్వామి వారి శేష వస్త్రాంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ క్రమంలోనే క్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌక్యాలు కలగకుండా ఏర్పాట్లు పకద్భందీగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గడివేములలో ఏఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ ఎండి ఫిరోజ్



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక
నంద్యాల జిల్లా గడివేముల మండలంలో నూతనంగా వెలసిన ఏఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ ఎండి ఫిరోజ్ హాజరైనారు. ఆయనకు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు రఫిక్, ఫరూక్, ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ ఆర్ ఫంక్షన్ హాల్ యాజమాన్యం సిబ్బందితో గడివేముల గ్రామానికి వివాహ శుభకార్యాలకు అన్ని ఫంక్షన్లకు సంబంధించి ఇతర దూర ప్రాంతాలకు వెళ్లకుండా మన గడివేముల్లోనే మంచి హంగులతో ఆర్భాటాలతో ఏర్పరిచిన ఏఆర్ ఫంక్షన్ హాల్ అధనూతలమైన అంగులతో నిర్మించిన బడినది. గడివేముల మండల పరిధిలోని అన్ని గ్రామాల సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ ఫంక్షన్ హాల్ నిర్మించబడినది అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కల్లూరు అర్బన్ పరిధిలో రూ. 1.60 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**-శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
కల్లూరు అర్బన్ పరిధిలోని 28, 32 వార్డుల్లో అభివృద్ధి పనులకు భారీ నిధులు కేటాయించారు. బుధవారం నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపనలు నిర్వహించారు. వార్డుల వారీగా కేటాయించిన నిధుల వివరాలు: 28వ వార్డు (లక్ష్మీపురం): రూ. 90 లక్షల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీ కాలువల నిర్మాణం. 32వ వార్డు (ముజఫర్ నగర్): వాటర్ ట్యాంక్ సమీపంలో రూ. 70 లక్షలతో సీసీ డ్రైనేజీ కాలువల అభివృద్ధి పనులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని, నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాల్గొన్న ముఖ్య నాయకులు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్పొరేషన్ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు: కే. పార్వతమ్మ: ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్. రామాంజనేయులు: ఏపీ డైరెక్టర్. అకేపోగు వెంకటస్వామి: మాజీ జిల్లా పరిషత్ చైర్మన్. 28వ వార్డ్ ప్రతినిధులు: పుల్లారెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, రామి రెడ్డి, వేముల హరి, శివ, మురళి. బీజేపీ నాయకులు: అంజి. 32వ వార్డ్ ప్రతినిధులు: టైలర్ నాగరాజు, ఖాజా మొహిద్దిన్, పియు మాదన్న, రవి ప్రకాశ్ రెడ్డి, భాష, తలారి కృష్ణ, జంగళ సుంకన్న, సోమన్న. వీరితో పాటు మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, కూటమి పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
గురువారం 05-02-2026

# సంతు రవిదాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-**

సంతు రవిదాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కొలిమిగుండ్ల పట్టణంలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో 750 వ జన్మదిన రోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మీర్జాపుర గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, చింతరాయపల్లె గ్రామానికి చెందిన ఏ ఎల్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మంది చర్మకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించడం జరిగినది. ఆర్ఎస్ఎస్ ధర్మ ప్రచార వేత్త శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు సంతు రవిదాస్ జీవితం, ఆయన బోధనలు, సమాజానికి చేసిన సేవలను విశదీకరించారు. సమానత్వం, మానవత్వం, కులభేదాలు లేని సమాజ నిర్మాణమే రవిదాస్ ఆశయమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తూ నైతిక విలువలతో జీవించాలని సంతు రవిదాస్ తన జీవితం ద్వారా చాటిచెప్పారని తెలిపారు.అలాగే ధర్మం, న్యాయం, సామాజిక ఐక్యతే భారతీయ సంస్కృతి యొక్క మూలాధారమని, ఆవిలువలను యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. సంతు రవిదాస్ బోధనలు నేటి తరానికి మార్గదర్శకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక సమరసత సంయోజక్ లక్ష్మీనారాయణ , జిల్లా సహా ప్రచార ప్రముఖు శ్రీనివాసులు, ఖండ కార్యవాహ చంద్రశేఖర్ రెడ్డి ఖండ ప్రౌఢ ప్రముఖు రాముడు నాయక్ ఖండ సామాజిక సమరసత ప్రముఖు రామలక్ష్మీరెడ్డి కళాశాల ప్రముఖు మోహన్ రామకృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి లక్ష్మీకాంత్ లక్ష్మయ్య చెట్టి సిద్దయ్య, వడ్డే వెంకటయ్య, వడ్డే వెంకటస్వామి పాల్గొన్నారు స్థానిక భక్తులు, రవిదాస్ సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతు రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా ముగిసింది.

# ప్రమాదం లో కాళ్ళు కోల్పోయిన వ్యక్తి కి ఆర్థిక సహాయం అందించిన టిడిపి నాయకులు




**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఫిబ్రవరి 4 ):--**

బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం హరిజనవాడకు చెందిన బందరుగాళ్ల ఓబులేష్ కు గత నెల క్రితం లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామంలోని టిడిపి నాయకులు 10 వ వార్డ్ మెంబర్ బొమ్మేగాళ్ల. నాగరాజు,8 వ వార్డ్ కోలు. మనోహర్, టీడీపీ నాయకులు అగ్గిరాజు, కోలు. సత్యం, బాకరిగాల్ల. నాగేంద్ర,దండు. రామయ్య, రామతీర్థం. నాగరాజు, వేణు, కొసనపల్లి రామాంజి. 6 వేల రూపాయలు అతనికి బుధవారం వారు ఆర్థిక సహాయం అందజేశారు. అంగవైకల్యం పొందిన బందరు గాళ్ళ. ఓబులేష్ భార్య నాగలక్ష్మమ్మ మాట్లాడుతూ... ఇంటి యజమాని ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయాడని ,తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, తమను అన్ని విదాలుగా ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా.. భాస్కర్ రావు

**వెల్దండ ఫిబ్రవరి 04 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):**



తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మేరకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జిగా వెల్దండ సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు ను నియమించడం జరిగింది. ఇక్కడ ఇన్చార్జిగా ఉన్న వాళ్య నాయక్ భూత్పూర్ ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ.. కల్వకుర్తి మున్సిపాలిటీలో గులాబీ జెండా జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యాచరణ, వ్యూహాలను, బూతు స్థాయి సమన్వయంపై నాయకుల కీలక సలహాలు, సూచనలు పాటించి గెలుపు దిశగా కృషి చేస్తామని తెలిపారు.

# బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన అంగన్వాడీ మరియు స్కీమ్ వర్కర్లు

**బేతంచెర్ల పల్లె వెలుగు (ఫిబ్రవరి 4):--**





అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దారుణం. -అంగన్వాడి జిల్లా అధ్యక్షులు జి. సేబా రాణి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ అంగన్వాడీలను అలాగే స్కీం వర్కర్లు అందరినీ విస్మరింపజేసిన బడ్జెట్ అని అలాగే కార్మికులకు తీవ్ర వ్యతిరేకమైన బడ్జెట్ అని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అల్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి సేబారాణి అన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు కేంద్ర బడ్జెట్ ప్రతులను (బడ్జెట్ కాఫీలు) అంగన్వాడి పట్టణ కార్యదర్శి ఎస్.గుల్జార్ బి ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు శోభారాణి,మరియు సిఐటియు నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్స్ ఉన్నారని అలాగే కోటి మందికి పైగా స్కీం వర్కర్లు వారి జీతాలు మరియు ఇతర అలవెన్సుపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా దుర్మార్గమైనదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2025 - 26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కంటే ఈ సంవత్సరం రెండు కోట్ల కు పైగా తగ్గించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. స్కీం వర్కర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒక్కటి కుడా వర్తింప చేయకుండ కార్మికులందరినీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క అడుగు ముందుకేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ కు అభివృద్ధికి చాలా దోహదపడుతుందని అనడం సిగ్గుచేటని వారి విమర్శించారు. రాష్ట్రం రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా జీవించాలంటే కిందిస్థాయి కార్మికులు అలాగే ఉద్యోగులు స్కీమ్ వర్కర్లు ప్రతి కార్మిక రంగం పనిచేస్తేనే రాష్ట్ర ప్రభుత్వం సుభిక్షంగా ఉంటుందనే విషయాన్ని మూడుసార్లు రాష్టనికి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి పరిపాలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ విషయము గుర్తు రాకపోవడం దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారి కింది స్థాయి నుండి పనిచేసే కార్మికులు ఉద్యోగులు స్కీం వర్కర్లు ధ్వజమెత్తి వారి వారి వృత్తులను తాత్కాలికంగా నిలిపివేస్తే రాష్ట్రంలోని పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అధికార ప్రభుత్వం ఒక్కసారి పరీక్షించుకోవాలని అన్నారు. అందుకే ఈనెల 12వ తేదీ దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయడానికి ప్రతి కార్మిక సంఘంలోని కార్మికులందరూ సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ కాజా భాష, రామకృష్ణ, గోర్లగుట్ట భాస్కర్, మేరీ, రమాదేవి, అనూష, ఆదిలక్ష్మి,లక్ష్మీదేవి, రాధాదేవి, మల్లేశ్వరి, రాధమ్మ, నరసమ్మ, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, దయామని, కళావతి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల కేసీ కెనాల్‌కు ఘనంగా జలహారతి







**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల ప్రాంత రైతాంగానికి వరప్రదాయిని అయిన కేసీ కెనాల్ (కర్నూలు-కడప) కాలువకు బుధవారం ఘనంగా 'జలహారతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ కి పోన్నాపురం కాలనీ వద్ద పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 19వ వార్డు టీడీపీ ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిరోజ్ కాలువకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల రైతాంగానికి సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించే కేసీ కెనాల్‌కు తగినంత నీరు విడుదల కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, సాగునీటి లభ్యత పెరగడం వల్ల ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, బ్యాంకు తిమ్మయ్య, డైరెక్టర్లు మునియార్ ఖలీల్ , ఉప్పరి సురేష్ కుమార్ , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, బోయ రామకృష్ణ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , చలం బాబు , మిట్నాల రవి , వడ్డే జనార్ధన్, ఖాజా శంకర్, సుబ్బయ్య, జనార్ధన్ ,సాయి రామ్, బద్రి శెట్టి రవి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్ ,కెసిపి పుల్లయ్య, విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, కోడూరు శీను, అడ్వకేట్ హరి, వార్డు సెక్రటరీ కాజా శంకర్, టిడిపి సీనియర్ నాయకులు పుట్ట నాగరాజు, గొల్ల రమణ, వెంకటరమణ, నాగేశం, రైటర్ ప్రసాద్ ,యువ నాయకులు సుబ్బు, శ్రీలం శేఖర్ ,బూత్ ఇంచార్జ్ దివాకర్, షేక్ మూర్తిజ, జనసేన యువ నాయకుడు ఆకాశ రెడ్డి, ధనుంజయ శర్మ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

# నంద్యాలలో ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ 2 కిలోమీటర్ల వాకథాన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) పురస్కరించుకుని నంద్యాల డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ మరియు ఒమేగా హాస్పిటల్స్ (కర్నూలు) సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో భారీ "2 కె ఎం వాకథాన్" నిర్వహించారు. క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా "యునైటెడ్ బై యూనిక్యూ స్టెప్స్ టూ బిల్డ్ కాన్సర్ అవేర్నెస్" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విచ్చేసి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ వాకథాన్ శ్రీనివాస్ సెంటర్ నుండి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "నేటి కాలంలో క్యాన్సర్ అనేది ఒక భయంకరమైన వ్యాధిగా మారినప్పటికీ, సరైన అవగాహన మరియు ముందస్తు జాగ్రత్తలతో దీనిని జయించడం సాధ్యమే అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, మితిమీరిన ఒత్తిడి మరియు పొగాకు ఉత్పత్తుల వాడకం క్యాన్సర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. శరీరంలో కలిగే చిన్న మార్పులను గమనించి, ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చెయ్యవచ్చున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ క్యాన్సర్ అంటే భయం మరియు అపోహలు ఉన్నాయి అని. వాటిని తొలగించి, ప్రజలను చైతన్యం చేయడంలో డాక్టర్ల పాత్ర అభినందనీయం అని ప్రశంసించారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు అని అన్నారు. డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ మరియు ఒమేగా హాస్పిటల్స్ కలిసి ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరం అని. ఈ వాకథాన్ ద్వారా నంద్యాల ప్రజల్లో క్యాన్సర్ పట్ల చైతన్యం వస్తుందని ఆశిస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి. గురు ప్రసాద్ (బీడీస్), సెక్రటరీ డాక్టర్ కె. శ్రవణ్ కుమార్ (బీడీస్), జాయింట్ సెక్రటరీ డాక్టర్ బి. సంతోష్ (ఎండీస్), డైరెక్టర్ ఉప్పర సురేష్ కుమార్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్, చలం బాబు, బుగ్గ రాముడు, బోయ రామకృష్ణ లాల్ మరియు పలువురు వైద్యులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# 40 మంది గిరిజనులకు 'ఆధార్' లేక ప్రభుత్వపథకాలకు దూరం

**రుద్రవరం పల్లె వెలుగు :**

రుద్రవరం మండలం చిన్నయ్య స్వామి చెంచుగూడెం గ్రామంలో 60 కుటుంబాలు ఉన్న గిరిజన వాడలో40 మంది చెంచులకు ఆధార్ కార్డు లేక ప్రభుత్వం పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని రుద్రవరం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో గ్రామ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లె వారి సహాయ సహకారాలతో పౌల్ట్రీ డెవలప్మెంట్ ద్వారా ఉచితంగా కోళ్లను పంపిణీ చేయాలని చెంచుగూడెం ను సందర్శించి అర్హులైన వారిని ఎన్నుకోవాలని సర్వే చేపట్టామన్నారు. ఇందులో భాగంగా దాదాపు 60 కుటుంబాలు ఉన్న గ్రామంలో సుమారు 40 మంది




గిరిజనులకు ఆధార్ కార్డులు లేవని మా సర్వేలో తేలిందన్నారు. వీరికి ప్రభుత్వ నుండి వచ్చే పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మేము చేపట్టిన పౌల్ట్రీ డెవలప్మెంట్ కార్యక్రమానికి ముఖ్యంగా ఆధార్ కార్డు ఉన్నవారే అర్హులు కాబట్టి వారు కచ్చితంగా ఆధార్ కార్డు పొందాలని త్వరలో గిరిజన కుటుంబాల అభివృద్ధికి మేలు జాతి కోళ్లను పంపిణీ చేయాలనే దృఢ




సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కనుక ఆధార్ కార్డు లేని ప్రతి ఒక్కరు సంబంధిత అధికారుల దగ్గరికి వెళ్లి వెంటనే ఆధార్ కార్డు పొందాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ దుర్గాప్రసాద్, ఏ హెచ్ ఏ బాలు నాయక్, అధిక సంఖ్యలో చిన్నయస్వామి చెంచుగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు దినపత్రిక.4**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ గారి జన్మదిన వేడుకలు ఈరోజు షామీర్‌పేట్‌లోని వ్యాలీలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకల్లో ప్రభాకర్ గౌడ్ గారిని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్. ఏలూరి శ్రీనివాస్. శ్రీనివాస్ రెడ్డి.తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి



**-సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 4**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటిస్తున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ఫిబ్రవరి 6 వ తేది నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు పాల్గొననున్న నేపథ్యంలో హెలిప్యాడ్, ప్రజావేదిక తదితర ఏర్పాట్లను సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం



ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎంట్రన్స్ లో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా వేదిక ప్రాంగణంలో ఎక్కువ మంది రైతులు వచ్చే అవకాశం ఉన్నందున బ్యారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లు పై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్, పార్టీ కార్యకర్తల సమావేశపు ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్, రోడ్డు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఇంచార్జ్







ఆర్డీఓ అజయ్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనానికి భూమి పూజ



**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

వెల్దండ ఫిబ్రవరి 04 ప్రతినిధి/ రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక): వెల్దండ మండల కేంద్రంలోని 7వ వార్డులో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, స్థానిక పాలకవర్గంతో కలిసి గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా.. రూ. 6 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ కవితరమేష్, గోసుల కొండయ్య, బాదేపల్లి రమేష్, పిల్లి దేవేందర్,మారేపల్లి శ్రీను, రేవల్లి మానస రాజు, సిర్సనగండ్ల శేఖర్, మల్లేశ్వరి రంగనాథం, వాణి పురుషోత్తం చారి, జంగిలి సునీత ఆనంద్, నాయకులు రాఘవేందర్ రెడ్డి, ఎండి హమీద్, మట్ట నాగేశ్వర్, కృష్ణ ముదిరాజ్, కాసారపు వెంకటయ్య, పుట్ట యాదయ్య, కొయ్యల పుల్లయ్య, మాసుల బాలరాజ్, మట్ట నిరంజన్, గద్దటి నారాయణ, సుధాకర్, కృపానందం, శేఖర్, శ్రీను, ఈదులపల్లి శ్రీనివాస్, మట్ట భరత్ గౌడ్,అధికారులు పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, కార్యదర్శి గిరి గౌడ్, గ్రామ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమణీయంగా అగసనూరు లో శ్రీ విశ్వశివలింగేశ్వర స్వామి రథోత్సవం







**కోసిగి, ఫిబ్రవరి - 04 (పల్లెవెలుగు):**

మండల పరిధి అగసనూరు గ్రామంలో శ్రీ విశ్వశివలింగేశ్వర స్వామి రథోత్సవం కనుల పండుగగా సాగింది. దేవాలయం ప్రధాన అర్చకులు గుడి ఈరన్న ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుంచి హోమంతో మొదలై జలభిషేకం, అభిషేకం, కుంకుమార్చన, గాంధాభిషేకం, ఆకుపూజ, హోమ పూజ వంటి విశేష పూజలతో పాటు పెద్ద ఎత్తున పూలమాలలతో స్వామివారిని అలంకరించారు. స్వామివారి జాత్ర సందర్భంగా దేవాలయాన్నీ పచ్చని తోరణాలు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రథోత్సవంలో భాగంగా అన్ని రకాల పార్టీ నాయకులు ఉదయం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహ మూర్తులను రథోత్సవంలో ఉంచి డొళ్ళు, మేళతాలతో ఊరేగింపుగా శివస్వాములు మరియు భక్తుల ఓం నమశ్శివాయ అనే ధ్వనులు నడుమ రథోత్సవం ఎదురు బసవన్న గుడి వరకు ముందుకు సాగింది. రథోత్సవానికి ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. రథోత్సవం అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో ముమ్మరంగా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం

**బీఆర్ఎస్ కు ఓటు అభివృద్ధికి చోటు.. విజితా రెడ్డి**



**ఆమనగల్లు ఫిబ్రవరి 4 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తెలంగాణ ఉద్యమకారిని, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ విజితా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 15వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎంగలి భాగ్యలక్ష్మి రఘును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆమనగల్లు పట్టణంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప మరోటి లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ ఇప్పటివరకు అమలు అమలు కాని విషయాన్ని ప్రజలు గుర్తించి, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధికి, కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల అభివృద్ధి వెనుకబాటు తనానికి జరుగుతున్న ధర్మపోరు ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**ఫిబ్రవరి - 04 (పల్లెవెలుగు):**

ఈనెల 11న జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు దిశానిర్దేశం ముఖ్య అతిథులుగా హాజరైన , టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ,పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ పాల్గొన్న అన్ని వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు దిశ నిర్దేశ చేశారు.



## మీ శ్రేయోభిలాషి గా వస్తున్నా.. ఆశీర్వదించండి

కల్వకుర్తి ఫిబ్రవరి 4 ప్రతినిధి రామాంజనేయులు (పల్లె వెలుగు దినపత్రిక):



కల్వకుర్తి మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి.. ఎర్రం యాదమ్మ
11వ వార్డులో బిఎస్పి ప్రచారానికి అపూర్వ స్పందన అలరించి గెలిపిస్తే.. వార్డులు అభివృద్ధి చేసి చూపిస్తా ప్రచారంలో ముందంజలో విద్యావేత్త ఎర్రం యాదమ్మ కల్వకుర్తి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా మున్సిపాలిటీలోని 11వ వార్డు బీఎస్పీ అభ్యర్థి ఎర్రం యాదమ్మ ప్రచారానికి అపూర్వ స్పందన లభించిందని బిఎస్పి యువ నాయకులు ఎట్టి ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న సమస్యలపై క్షుణ్ణంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామన్నారు. కల్వకుర్తి ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని, అభివృద్ధికి అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన.. మార్కెట్ డైరెక్టర్

వెల్దండ ఫిబ్రవరి 4 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక)



తెలంగాణ రాష్ట్ర క్రీడలు మరియు యువజన సంఘం శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని చెర్కూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెక్క రాజశేఖర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమనగల్ పట్టణానికి వచ్చిన సందర్భంగా మంత్రిని కలిసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదం లో కాళ్ళు కోల్పోయిన వ్యక్తి కి ఆర్థిక సహాయం అందించిన టిడిపి నాయకులు



పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఫిబ్రవరి 4 ):--

బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం హరిజనవాడకు చెందిన బందరుగాళ్ల ఓబులేష్ కు గత నెల క్రితం లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామంలోని టిడిపి నాయకులు 10 వ వార్డ్ మెంబర్ బొమ్మేగాళ్ల. నాగరాజు,8 వ వార్డ్ కోలు. మనోహర్, టీడీపీ నాయకులు అగ్గిరాజు, కోలు. సత్యం, బాకరిగాల్ల. నాగేంద్ర,దండు. రామయ్య, రామతీర్థం. నాగరాజు, వేణు, కొసనపల్లి రామాంజి. 6 వేల రూపాయలు అతనికి బుధవారం వారు ఆర్థిక సహాయం అందజేశారు. అంగవైకల్యం పొందిన బందరు గాళ్ళ. ఓబులేష్ భార్య నాగలక్ష్మమ్మ మాట్లాడుతూ... ఇంటి యజమాని ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయాడని ,తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, తమను అన్ని విదాలుగా ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## సీఎం చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

**-మండల టీడీపీ నాయకులు**

నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 4




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 6వ తేదీన కర్నూలు జిల్లాలోని కలుగొట్ల గ్రామంలో పర్యటించనున్నారని, ఈ పర్యటనను కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని నందవరం మండల టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నందవరం మండల టీడీపీ అధ్యక్షుడు ఖాసీంవలి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రాజముద్రతో కూడి పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులను పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండల పరిధిలో గల కలుగొట్ల గ్రామానికి రానున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి సారథ్యంలో సీఎం పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నార్నారు. గతంలో జగన్ రైతులకు ఆస్తుల పట్టాపుస్తకాలపై తన ఫోటో వేసుకుని రాక్షస ఆనందం పొందాడని, కూటమి ప్రభుత్వం వాటిని రద్దు చేసి రాజముద్రతో పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయడానికి నందవరం మండలంలోని కూటమి నాయకులు, కార్యర్తలు, నందమూరి అభిమానులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యకర్తంలో నందవరం మండల టీడీపీ సీనియర్ నాయకులు వెంకట్రామిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, మిట్టసోమాపురం వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా అభివృద్ధికి సహకరించని సీఎం గో బ్యాక్

**-విద్యార్థి యువజన సంఘాల పిలుపు**
**జిల్లా విద్యారంగా సమస్యలపై మాట్లాడి వాటి ఆమలకు హామీ ఇవ్వకపోతే సభను అడ్డుకుంటాం**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 4





నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఏ విధంగా జిల్లా ప్రాంతానికి వస్తారని ఎమ్మిగనూరులోని ఈరోజు కెవిపిఎస్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులు రంగప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ భాష, పిడిఎస్ జిల్లా కార్యదర్శి, మహేంద్ర, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్, బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కార్యదర్శి శేఖర్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు వీరేష్, డిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్, వైయస్సార్ విద్యార్థి సంఘం నాయకులు సాయి, పిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, ఆర్పీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అఫ్రిద్ ఆర్ యుఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ, ఆర్ ఏ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులు ఉన్నత ఉన్నత విద్య దూరం చేయాలన్న ఆలోచనతో పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల అనేకమైన ఇబ్బందులు పడుతున్నారని వారి తల్లిదండ్రులు అప్పులు తెచ్చి మరి కాలేజ్ ఫీజులు కడుతున్నారని అన్నారు. చదువు పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్ కోసం కళాశాల దగ్గరికి వెళ్తే పెండింగ్ ఉన్న కాలేజీ ఫీజులను చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని యాజమాన్యం చెప్పడం వల్ల చాలామంది విద్యార్థులు యూనివర్సిటీలోనే వారి సర్టిఫికెట్లు పెట్టి దూర ప్రాంతాలకు వలసలు వెళ్లి బ్రతికే పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో కనిపిస్తా ఉందని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో వైద్యం,విద్య పూర్తిగా ప్రైవేటుపరం చేసే ఆలోచనలు కూటమి ప్రభుత్వం చేస్తుందని ఈ ఆలోచనలను విరమించుకోవాలని అన్నారు. తక్షణమే ఆదోనిలోని మెడికల్ కళాశాలను ప్రభుత్వమే పూర్తి చేసి గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారన్నారు. జిల్లాలో జాతీయ న్యాయ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని పత్రికా ప్రకటనలు ఇవ్వడం తప్ప ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణ పనులు ప్రారంభించలేదని ఈరోజు న్యాయవిద్య కోసం ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు అసలు భయ పరిస్థితి కర్నూలు జిల్లాలోని విద్యార్థులకు నెలకొందని వారన్నారు. తక్షణమే జిల్లాలో న్యాయ యూనివర్సిటీలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా 10,500 మంది విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పట్టణ ప్రాంతాలకు వలసలకు వెళ్తున్న వాటిని నివారించడంలో అధికారుల అన్నారు విఫలం చెందారని అన్నారు. పేరుకు మాత్రమే సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ధనాన్ని కొంతమంది వ్యక్తులకు దారా దత్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లాలో సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలు ప్రతి మండలానికి కనీసం 2 చొప్పున ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీల భవన నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి. రాయలసీమ, క్లస్టర్, ఉర్దూ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ఉపకులాపతి, ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరులో టెక్స్టైల్ పార్కు నిర్మాణ పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేస్తూ ఈ డిమాండ్లన్నిటిని తక్షణమే అమలు చేస్తామని ఆరో బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు హామీ ఇవ్వకపోతే ఆ కార్యక్రమాన్ని అడ్డుకుంటామని వారు తెలిపారు. అనంతరం మోహన్ బాబు యూనివర్సిటీ ని వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో శివ సర్కిల్లో మోహన్ బాబు దిష్టిబొమ్మను కాల్చడం జరిగింది, విద్యార్థు సంఘాలు నాయకులు విద్యార్థుల సమస్యల కోసం పోరాటాలు చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోహన్ బాబు యూనివర్సిటీలో 27 కోట్ల రూపాయలు విద్యార్థుల నుంచి అక్రమంగా వసూలు చేశారని విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల సంఘాల దగ్గర వచ్చారు దానిపైన విద్యార్థి సంఘాల నాయకులు విద్యాశాఖ మంత్రి కి, విద్య కమిషనర్ కి, రాష్ట్ర గవర్నర్ గారికి, మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాల గురించి వినతి పత్రాలు పంపడం జరిగింది అదేవిధంగా తిరుపతి కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నాకు వెళుతుండగా ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్ ఉపాధ్యక్షు వినోద్ మోహన్ బాబు 30 మంది బౌన్సర్లు పంపి కిడ్నాప్ చేయడం మోహన్ బాబుకు మంచు మనోజ్ కు ఇది సరైన కాదని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు కావున వెంటనే మోహన్ బాబును మంచు మనోజ్ ను పై క్రిమినల్ కేసు పెట్టాలి అరెస్ట్ చేసి జైలు పంపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు రాబోయే కాలంలో ఏ యూనివర్సిటీలో అయినా విద్యార్థి సంఘాల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన దాడులు చేసిన సహించబోమని వారన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు రాము, శ్రీనివాసులు, శశిధర్, బాల శివ, నరేంద్ర, పార్థసారథి, జై చంద్ర, పవన్ యువజన సంఘాల నాయకులు విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం వెళ్తుండగా వాహనం బోల్తా, ఐదుగురికి తీవ్ర గాయాలు

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 3



మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్తున్న భక్తుల వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలో చోటుచేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ప్రాంతం నుంచి భక్తులతో మేడారానికి వెళ్తున్న వాహనం తాడ్వాయి మండల కేంద్రం దాటిన రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రమాదకర మలుపు వద్ద అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. డ్రైవర్ వాహనాన్ని నియంత్రించలేకపోవడంతో ఒక్కసారిగా రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో వాహనంలో సుమారు పదిమందికి పైగా ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులలో ఇద్దరి పరిస్థితి విషమంగాఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. సంఘటనపై తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మేడారం జాతర రద్దీ నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర మలుపుల వద్ద వేగ నియంత్రణ పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# అమ్మవార్లను దర్శించుకున్న 5లక్షల మంది భక్తులు

**-5 వేల మంది కార్మికులతో నిరంతరం పారిశుధ్య పనులు**
**-మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4,





బుధవారం తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం పండగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో కలిసి జాతర చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని స్వచ్ఛమైన మేడారం గ్రామాన్ని గ్రామస్తులకు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ బుధవారం మేడారం జాతర తిరువారం పండుగ ఘన నిర్వహించుకోవడం జరిగిందని సుమారు 5 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని తెలిపారు. ప్రధాన జాతర ముగిసిన అనంతరం కూడా భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యం లో వారందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు,శానిటేషన్ గానీ రవాణా సౌకర్యం ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. 2026 మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు వచ్చారని ఇంకా వారం రోజులపాటు భక్తుల రద్దీ కొనసాగుతుందని పేర్కొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి,డీఎస్పీ,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి,నోటుకు,ఓటు అమ్ముకోవద్దు: ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక

ఫిబ్రవరి 4,పల్లె వెలుగు



మద్యానికి,నోటుకు,ఓటు అమ్ముకోవద్దు అని ఎన్నికలను రిటైల్ కాల్ కొనుగోలు హోల్సేల్ అమ్మకాలుగా మార్చిన రాజకీయ పార్టీలను నిలదీయయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక పిలుపు నిచ్చింది బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జైభారత్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నోట్లకి మద్యానికి ఓటు అమ్ముకోవద్దని ప్రచార కరపత్రాలు గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ మాట్లాడుతూ ఎన్నికలలో మద్యం, ధన ప్రభావం వల్ల ఎన్నికల వ్యవస్థ కలుషితమైందని అన్నారు.

# అభివృద్ధి చేయడం చేతకాదు కానీ అసత్య ప్రచారాలు చేయడం ఏంటి

**-మేడారం జాతర విజయవంతం కావడాన్ని ఓర్చుకోలేక మతి భ్రమించి చిల్లర మాటలు మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు**

**-ప్రతి దానిని రాజకీయ కోణంలో చూడడం, విమర్శించడం మంచి పద్ధతి కాదు**

**-మేడారం జాతర అభివృద్ధి కోసంబి.ఆర్.ఎస్.పదేండ్లలో ఏం చేసింది**

**-ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**





ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి-4 పల్లె వెలుగు

గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి మేడారం జాతర గుడి నిర్మాణం కోసం 250 కోట్ల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే మేడారం జాతరను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ములుగు ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీను అన్న కి, అహర్నిశలు మేడారం జాతర కోసం ప్రతి పనిని దగ్గరుండి మరి చూసుకున్న మన ఆడబిడ్డ, మంత్రి సీతక్క కి, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖకి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి, ఎంపీ బలరాం నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ మేడారం జాతర యొక్క విశిష్ఠతను ప్రపంచం నలుమూలల తెలియజేసేలా, అత్యంత సుందరంగా తీర్చిదిద్ది, సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు మేడారం జాతర వచ్చి, వన దేవతలను దర్శించుకుని వెళ్ళడంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆటంకాలు లేకుండా అన్ని తానై, అనుక్షణం కంటి మీద కునుకు లేకుండా పని చేసిన మన ఇంటి ఆడబిడ్డ మంత్రి దనసరి అనసూయ సీతక్కకి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను అని, ఒక గిరిజన బిడ్డగా, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలియజేసేలా గుర్తులు చేపించి, ఒకప్పటి ఆదివాసీ నాగరికతను కళ్ళకు కనిపించేలా, మేడారం జాతరను అత్యంత సుందరమైన ప్రదేశంగా తీర్చిదిద్దడంలో సీతక్క పాత్ర మరువలేనిది. మేడారం జాతర అభివృద్ధి, గుడి నిర్మాణం, రోడ్ల విస్తరణ వలన మేడారం గ్రామం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అని, గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులు అబ్బురపడేలా మేడారం జాతరను తీర్చిదిద్ది మేడారం జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగంతో సీతక్క పని చేయించిన తీరు అమోఘం, అద్భుతం అని చెప్పాలి. ఒక ఉక్కు మనిషిలా, ధృఢమైన సంకల్పంతో, మొక్కవోని ధైర్యంతో సీతక్క గారు మేడారం అడవి తల్లుల కోసం చేసిన అభివృద్ధిని హర్షించాల్సింది పోయి, సోయి లేని బి.ఆర్.ఎస్. నాయకులు విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. మేడారం జాతర జనవరి 28 నుండి 31 వరకు అంగరంగ వైభవంగా జరిగిందని, సీతక్క ఒక్కతే ఇంత పెద్ద జాతరను విజయవంతం చేయడాన్ని తట్టుకోలేక బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు మతి భ్రమించి జాతర ఫెయిల్ అయింది అని, జాతర సక్సెస్ కాలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అసలు జాతర గురించి తెలియని కేటీఆర్ కూడా జాతరలో భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారని అనడం, జాతర సక్సెస్ కాలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసలు జాతర రెండు కోట్లకు పైగా భక్తులు వచ్చి దర్శించుకుని మేడారం చాలా అభివృద్ధి చెందిందని, మేడారం తల్లుల విశిష్ఠత నలుమూలల వ్యాప్తి చెందింది అని భక్తులు అంటుంటే కేవలం బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు మాత్రం జాతర ఫెయిల్, జాతర ఫ్లాప్ ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు తప్ప అసలు జాతర అంటే ఏమిటి? జాతర ఎక్కడ ఫెయిల్ అయింది, ఫెయిల్ అయింది అని చెప్పడానికి గల కారణాలు ఏంటో ఇప్పటివరకు చెప్పకపోవడం గమనార్హం, కేవలం బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు పెయిడ్ ఆర్టిస్టులతో దొంగ రీల్స్ చేయిస్తూ మేడారం జాతరను మరియు సీతక్క కీర్తిని అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు అని అన్నారు. మేడారం జాతరకు వచ్చిన ప్రతి భక్తుడు ఆశ్చర్యపోయేలా జాతరను విజయవంతం చేసిన సీతక్క కీర్తిని కించపరచాలని చూస్తున్నారు. అందుకే ఎంతసేపు జాతర ఫెయిల్ అయిందని వాడుతున్నారని అన్నారు. ఇంకొక బి.ఆర్.ఎస్.నాయకుడు అంటాడు రీల్స్ తప్ప మేడారం జాతరలో ఏమి లేదని, మేడారం జాతరలో ఏమిలేనిదే రెండు కోట్లకు పైగా భక్తులు దర్శించుకున్నారా చెప్పు, మీ రాజకీయ లబ్ధి కోసం, సీతక్క కీర్తిని దెబ్బతీయడం కోసం వన దేవతల జోలికి పోయి, ఆదివాసీల సంస్కృతిని కించపరచడం తప్ప బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు పెద్దగా చేసింది ఏమీలేదని అన్నారు. సీతక్క చేసిన అభివృద్ధిని, మేడారం జాతర యొక్క విశిష్ఠతను, ఆదివాసీల సంస్కృతిని యావత్తు ప్రపంచం అంత చూసేలా సామాజిక మాధ్యమాల్లో పెడితే ఎందుకు తప్పు చెప్పండి, మన దేశం, మన రాష్ట్రం, మన ప్రాంతంలో ఉన్న పోరాట తల్లుల నిజ గాథను ప్రపంచ దేశాలు తెలుసుకోవడం బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు నచ్చట్లేదా చెప్పండి అని నిగ్గదీసి అడిగారు. బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు సవాల్ దమ్ముంటే మేడారం నడి బొడ్డున కూర్చుందాం, మేడారం జాతర ఎంత సక్సెస్ అయింది అనేది అక్కడి ప్రజలు మేము చెప్తాం, మేడారం తల్లుల మీద ప్రమాణం చేసి ఫెయిల్ అయింది అని పెయిడ్ బ్యాచ్ తో ప్రచారం చేయించే మీరు నిరూపిస్తారా తేల్చుకుందాం రండి అని అన్నారు. నిజంగా బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక మారుమూల ప్రాంతంలో, వెనుకబడిన తెగలో పుట్టి తన ప్రాంతంలో జరుగుతున్న మేడారం జాతర అభివృద్ధి కోసం 250 కోట్లు పైగా తెచ్చి అభివృద్ధి చేస్తున్న సీతక్కని చూసి ఇకనైనా గర్వించండి. అంతేకాని మీ రాజకీయ లబ్ధి కోసం, దొరల ఎంగిలి మెతుకుల కోసం దొంగ ప్రచారాలు చేసి ప్రజలను పక్కదోవ పట్టించకుండా జరిగిన అభివృద్ధిని గత పదేండ్లలో బి.ఆర్.ఎస్.పార్టీ ఎందుకు చేయలేదో ఆత్మ విమర్శ చేసుకోండి అని అన్నారు. ఇంకోసారి సీతక్క గురించి కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కానీ అబద్ధం, అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. మీరు నిజంగా ప్రజలపై అభిమానం ఉంటే ప్రజా సమస్యలపై కొట్లాడండి, మేము కూడా ఆహ్వానిస్తాం, మేము ఏదైనా తప్పు చేస్తే ప్రశ్నించండి తప్పులను సరిదిద్దుకుంటాం అంతేకాని మేము ఏం చేసిన తప్పు అంటే మాత్రం కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి గార్లతో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# వాణిజ్య బంధాలూ సమర వివాదాలూ







ఫిబ్రవరి-4 పల్లె వెలుగు

రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండో రోజే పార్లమెంటులో తీవ్ర గందరగోళం నెలకొన్నది. దీన్నిబట్టి చూస్తే అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరగాలన్న...రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండో రోజే పార్లమెంటులో తీవ్ర గందరగోళం నెలకొన్నది. దీన్నిబట్టి చూస్తే అసలు పార్లమెంట్ సమావేశాలు సజావుగా జరగాలన్న ఉద్దేశం అటు ప్రతిపక్షాలకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ ఉన్నదా అన్న అనుమానం వస్తోంది. సాధారణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగడం ఆనవాయితీ. ఆ తర్వాతే బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చలు మొదలవుతాయి. పార్లమెంటు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి వెలువరించే ప్రసంగం ఒక రకంగా ప్రభుత్వ విధాన డాక్యుమెంట్. నిజానికి మోదీ ప్రభుత్వం అమలుపరుస్తోన్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇస్తోన్న ప్రాధాన్యం గురించి రాష్ట్రపతి ప్రపంగం వివరించింది.. రాజకీయ విభేదాలు విస్మరించి వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా జాతీయ ప్రజాప్రతినిధులు అందరూ దేశ ప్రయోజనాలకోసం కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. విచిత్రమేమంటే బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటి రోజే పాలక, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలతో సభా సమావేశాలు కొనసాగలేని పరిస్థితి ఏర్పడింది. ఇందుకు ఎవరు కారణం? రాష్ట్రపతి ప్రసంగంపై సోమవారం నాడు ప్రారంభమైన చర్చలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య కాంగ్రెస్‌పై వాడి వేడి బాణాలు సంధించారు. భారతీయ నాగరికత, సంస్కృతి, జాతీయవాదం, దేశభక్తి అనే వాటికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకమని ఆయన మాట్లాడిన మాటలు కాంగ్రెస్‌ను రెచ్చగొట్టాయి. ఇప్పటికే అనేక గాయాలతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ ఊరుకుంటుందా? ఆ వెంటనే కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రంగంలోకి దిగి తమ దేశ భక్తిని, జాతీయవాదాన్ని శంకించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'మా దేశ భక్తి గురించి, భారతీయ సంస్కృతి గురించి బీజేపీ యువ ఎంపీ వ్యాఖ్యలు చేసినందుకే నేను కొన్ని వాక్యాలను చదివి వినిపించదలుచుకున్నాను' అని రాహుల్ మొదలుపెట్టారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పేరిట 2020లో చైనాతో జరిగిన సరిహద్దు ఘర్షణపై మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రచించిన పుస్తకంలో ఉన్న అంశాలపై 'కారవాన్' అనే పత్రిక వెలువడిన ఆ పుస్తక భాగాలను చదవ సాగారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురించి నరవణే రాసిన వాక్యాలను చదవడం మొదలుపెట్టగానే బీజేపీ ఎంపీలు తీవ్ర గందరగోళం సృష్టించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇంకా ప్రచురణ కాని ఆ పుస్తకంలోని వాక్యాలను ఎలా చదువుతారని మంత్రులు ప్రశ్నించారు. స్పీకర్ ఓం బిర్లా కూడా 342 నిబంధన క్రింద అలా చదవడం కుదరదని స్పష్టం చేశారు. అధికార ప్రతిపక్ష సభ్యుల మధ్యే కాక, స్పీకర్‌కూ, ప్రతిపక్ష సభ్యుల మధ్య కూడా వాగ్వివాదం జరిగింది. మంగళవారం కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. తాను నరవణే పుస్తకంలో ఉన్న అంశాలు సరైనవేనని సాధికారికంగా చెబుతున్నానంటూ రాహుల్ స్పీకర్‌కు నోట్ సమర్పించి మరీ మళ్లీ ప్రసంగం ప్రారంభించారు. అయితే అధికార పక్షం వారు యథా ప్రకారం రాహుల్ మాట్లాడకుండా అడ్డుకున్నారు. ప్రధానమంత్రి అన్న పదం ఉచ్చరించినప్పుడల్లా స్పీకర్ అడ్డుకున్నారు. రాహుల్‌ను అడ్డుకుంటున్నారని గందరగోళం సృష్టించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలను సస్పెండ్ చేశారు. చివరకు అనేక వాయిదాల తర్వాత సభ మళ్లీ బుధవారానికి వాయిదా పడింది. అసలీ పరిస్థితి ఎందుకు వచ్చింది? తేజస్వి సూర్య విమర్శనాస్త్రాలే కాంగ్రెస్‌ను రెచ్చగొట్టాయా? జనరల్ నరవణే పుస్తకంలోని అంశాలను రాహుల్ ప్రస్తావించకుండా బీజేపీ ఎందుకు అడ్డుకుంటోంది? నిజానికి నరవణే పుస్తకం వెలుగులోకి రాకుండా గత రెండేళ్లుగా కేంద్రం అడ్డుకుంటోంది. ఆ పుస్తకం ప్రచురించడానికి రక్షణమంత్రిత్వ శాఖ, విదేశాంగమంత్రిత్వ శాఖ ఇంతవరకూ పబ్లిషర్‌కు అనుమతినీయలేదు. 'నేను రాయాల్సింది రాశాను. ఇక ఆ పుస్తకాన్ని ఎలా విడుదల చేయాలో పబ్లిషరే తేల్చుకోవాలి' అని నరవణే అన్నారు. ఆ పుస్తకంలో తాను రాసిన అంశాలపై వస్తున్న వివాదం విషయమై కూడా ఆయన ఏ మాత్రం స్పందించలేదు. 'కారవాన్'లో వచ్చిన పుస్తక భాగాలపై కూడా ఆయన వ్యాఖ్యానించలేదు. అంటే తాను రాసిన వాటికి ఆయన కట్టుబడి ఉన్నట్లే కదా.భారత్ చైనాల మధ్య సరిహద్దు ఘర్షణలు కొత్త కాదు. ఆ పొరుగు దేశంతో విభేదాలు యుద్ధానికి దారితీయడంలో నెహ్రూ ప్రభుత్వ తప్పిదాల గురించి అనేక పుస్తకాలు వచ్చాయి. చైనాతో యుద్ధం జరుగుతున్నప్పుడు అసోంను కోల్పోతామేమోనన్న తపిస్తోంది..' అన్న ఆయన ఆవేదనాపూరిత వ్యాఖ్యలు విమర్శనాస్త్రాలే కాంగ్రెస్‌ను రెచ్చగొట్టాయా? జనరల్ నరవణే పుస్తకంలోని అంశాలను రాహుల్ ప్రస్తావించకుండా బీజేపీకప్పిపుచ్చడానికి ఎవరూ ప్రయత్నించలేదు. ఇవాళ కాంగ్రెస్ పార్టీ దేశ రక్షణ, భద్రత నుంచి అనేక విషయాల్లో ఆత్మరక్షణలో పడేందుకు, ఎన్నికల పరాభవాల నుంచి కోలుకోలేకపోతున్నందుకు అవే కారణం.

## వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి నీ కంటి శస్త్రచికిత్స అనంతరం పరామర్శ



నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 4

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమలగూడూరు ప్రకాష్ రెడ్డి కంటి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో, ఆయన స్వగృహంలో రాష్ట్ర కార్యదర్శి ఎమ్మిగనూరు నియోజగవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి,ఎమ్మిగనూరు మండల ఉపాధ్యక్షులు కందనాతి వేణుగోపాల్ రెడ్డి,దారల శీను, జాన హరికృష్ణ,తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైటిల్ కొట్టేదెవరో



పల్లె వెలుగు ఫిబ్రవరి 4

నేడు మహిళల ప్రీమియర్ లీగ్ ఫైనల్. ఢిల్లీతో బెంగళూరు ఢీ. వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-4 ఫైనల్ గురువారం జరగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య జరిగే ఫైనల్‌తో ఈ సీజన్ ముగియనుంది. గత మూడు సీజన్‌లలో రెండుసార్లు టైటిల్ విజేత ముంబయి ఇండియన్స్ ఈసారి కనీసం ఎలిమినేటర్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. మరోవైపు గత మూడు సీజన్‌ల రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాల్గోసారి ఫైనల్‌కు చేరి చరిత్ర సృష్టించింది. బెంగళూరు జట్టు లీగ్ దశలో వరుసగా ఆడిన 8 మ్యాచుల్లో 6 విజయాలతో నేరుగా ఫైనల్‌కు చేరగా.. ఢిల్లీ క్యాపిటల్స్ ఎలిమినేటర్‌లో గుజరాత్ జెయింట్స్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలిచింది. బెంగళూరుకు స్మృతి మంధాన, ఢిల్లీకి జెమీమీ రోడ్రిగ్స్ సారథ్యం వహిస్తున్నారు. జనవరి 9న ముంబయి ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో సీజనావీ4 డబ్ల్యుపిఎల్ ప్రారంభమైంది. గురువారం జరిగే ఫైనల్ మ్యాచ్‌కు ముందు వరకు మొత్తం 21 మ్యాచ్‌లు జరిగాయి. బెంగళూరు జట్టు 2024 డబ్ల్యుపిఎల్ ఫైనల్లో ఢిల్లీ నిర్దేశించిన 8వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 2025 ఫైనల్లో ఢిల్లీ జట్టు 8పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమిపాలైంది.

## మీటర్ రీడర్ల ఆందోళనకు సిపిఎం మద్దతు



పల్లె వెలుగు ఫిబ్రవరి 4

విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడర్లు తమకు ప్రత్యామ్నాయ ఉపాధి కోరుతూ చేస్తున్న ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కమిటీ మద్దతు తెలిపింది. మీటర్ రీడర్లందరినీ కొనసాగించాలని విద్యుత్ సంస్థ యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ సంస్థలో మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్లు, అనేక సంవత్సరాలుగా అరకొర వేతనాలతో సేవలందిస్తున్నారని తెలిపారు. పీస్‌రేట్ పేరిట వీరందరికీ విద్యుత్ యాజమాన్యం కనీస వేతనాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఏ నాటికైనా తమను సంస్థలో విలీనం చేస్తారని వీరు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అదాని స్మార్ట్ మీటర్ల బిగింపు నేపథ్యంలో వీరికి ఉన్న ఉపాధిని పోగొట్టేలా యాజమాన్యం చర్యలున్నాయని తెలిపారు. వీరిని కొనసాగించాలని లేదా ప్రత్యామ్నాయ ఉపాధిని చూపాలని కోరుతూ చేస్తున్న ఆందోళన న్యాయమైందని తెలిపారు. మీటర్ రీడర్లు తదితర కేడర్లను కొనసాగించాలని, అందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## నీటి వివాదాల పరిష్కారానికి న్యాయమే ప్రాతిపదిక

ఫిబ్రవరి-4 పల్లె వెలుగు

'నీటి వివాదాలకు సామరస్యమే పరిష్కారం' అని ఆంధ్రజ్యోతిలో జనవరి 22న నెల్లూరు దుర్గాప్రసాద్ వ్యాసం రాశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాన్ని న్యాయ పోరాటాల...'నీటి వివాదాలకు సామరస్యమే పరిష్కారం' అని ఆంధ్రజ్యోతిలో జనవరి 22న నెల్లూరు దుర్గాప్రసాద్ వ్యాసం రాశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాన్ని న్యాయ పోరాటాల కంటే సామరస్యంగా పరిష్కరించుకోవడమే ఉత్తమమని సుప్రీంకోర్టు చేసిన సూచనను ప్రస్తావించారు. మౌలికంగా నల్లమల సాగర్‌కు నీరు తరలించడాన్ని సమర్థించారు. ఈ సమర్థనలో న్యాయం ఎంతమాత్రమూ లేదు. టీడీపీ పాలనలో మొత్తంగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ముఖ్యమంత్రుల ఏలుబడిలో తెలంగాణకు జరిగిన నష్టాన్ని ప్రసాద్ గుర్తించలేదు. న్యాయం ప్రాతిపదికన కాకుండా రాష్ట్రాల మధ్య జల వివాదాలకు ముగింపు దొరకదు. దానికి కొంత చరిత్రలోకి పోవాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో అటు గోదావరి బేసిన్‌లో, ఇటు కృష్ణా బేసిన్‌లో తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది. పెద్ద మనుషుల ఒప్పందాన్ని, గత ఒప్పందాలను చెత్తబుట్టపాలు చేయడంతో కృష్ణా బేసిన్‌లో ఈనాటికీ సాగునీరు లేక మహబూబ్‌నగర్ వలసల జిల్లాగా మిగిలింది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల భూములు సాగునీటికి నోచుకోక వివిధ రూపాలలో ఆక్రమణదారులకు, కొనుగోలుదారులకు అందివచ్చాయి. ఈ ఆక్రమణలో రైతుల కూలీల నిర్వాసితత్వం రాజధానికి పనివాళ్లను సమకూర్చింది. ఈ వైరుధ్యం పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం పుట్టింది. తొలి తెలంగాణ పోరాట కాలంలో జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటయింది. ఆ కోర్టు న్యాయం ప్రాతిపదికన కాకుండా రైపేరియన్ రైట్స్ ప్రాతిపదికన నీరు పంచడంతో అప్పటికి నిర్మాణమైన, నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టుల ప్రాతిపదికన, అనుభవం ప్రాతిపదికన నీరు పంచడంతో ఆంధ్రప్రదేశ్‌కు ఎగువ రాష్ట్రాల కన్నా ఎక్కువ నీరు లభించి, తెలంగాణకు నీరు దక్కలేదు. వంద శాతం బేసిన్‌లో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులు లేనందువల్ల ఈ నష్టం జరిగింది. 1956 నుంచి 2014 దాకా ఉమ్మడి రాష్ట్ర నిధులతోనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నది గుర్తు చేసుకుంటే, ఎందుకు తెలంగాణకు నష్టం జరిగిందో, ఎందుకు మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలు ఒక ఆక్టోపస్ బారిన పడ్డాయో తెలుస్తుంది. ఆ పోరాటాన్ని మురిపించి, లోబరుచుకుని ముగించారు. 1994లో కృష్ణానది నీటి వాటా కోసం మహబూబ్‌నగర్ జిల్లా నాగర్‌కర్నూల్ కేంద్రం నుంచి రెండవ తెలంగాణ పోరాటం మొదలైంది. 1995లో కృష్ణానది నీరు పంచకపోతే, తెలంగాణలో నీటి పథకాలు చేపట్టకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్ర సాధన పోరాటంగా మారుస్తామని అప్పటి ముఖ్యమంత్రికి హెచ్చరికలు చేసింది. 2000 సంవత్సరంలో బచావత్ ట్రిబ్యునల్ గడువు ముగిసి జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఏర్పడింది. సాగునీటిని రాష్ట్రాల వారీగా పంచుతున్నందున, తెలంగాణ రాష్ట్రం అయితేనే సాగునీరు దక్కుతుందని శ్రీకృష్ణ కమిటీ ముందు పాలమూరు అధ్యయన వేదిక వాదించింది, లేఖలు ఇచ్చింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2013 నవంబర్‌లో ఇచ్చిన తీర్పులో తెలంగాణకు న్యాయం దొరకలేదు, నీటి పంపిణీకి కోర్టులు ఎంచుకున్న 'అనుభవదారు' హక్కు అనే ప్రాతిపదికలోనే అన్యాయం ఉంది. 2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. విభజన చట్టంలో 8995 సెక్షన్లు నీటి పంపిణీని నిరోధించే విధంగా ఉన్నాయి. తదుపరి బచావత్ ట్రిబ్యునల్ తీర్పును ప్రమాణంగా తీసుకోవాలనే వాదనలు చేస్తున్నారు. నీటి పంపిణీ విషయంలో విభజన చట్టమూ అన్యాయం చేసింది. ఇప్పుడు విభజన చట్టం సెక్షన్3తో ట్రిబ్యునల్ ముందు వాదనలు జరుగుతున్నాయి. అటువైపు ఆంధ్రలో ఈ పదకొండు సంవత్సరాల్లో పలు విధాలుగా నీటి తరలింపు చర్యలు, నిర్మాణాలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వాలు చేసింది తక్కువ, మాట్లాడింది ఎక్కువ. ఈ పరిస్థితిలో నల్లమల సాగర్‌ను సమర్థిస్తూ దుర్గాప్రసాద్ సామరస్యపూర్వక చర్చల ప్రతిపాదన చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాలు తెలంగాణ హక్కును నొక్కి తెలంగాణ 299 టీఎంసీలు అంగీకరించిందని, ఇది శాశ్వత అంగీకారం అని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పు అందరికీ శిరోధార్యం కావాలని మాట్లాడుతున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వాలు బేసిన్‌లు లేవు, భేషజాలు లేవు అని మాట్లాడాయి. రేవంత్ ప్రభుత్వం ఆంధ్రా ఒక అడుగు ముందుకు వస్తే, మేం పదడుగులు ముందుకు వస్తాం అంటున్నది. బనకచర్ల, నల్లమలసాగర్, రాయలసీమ లిఫ్టు.. ఇలా అనేక పథకాలతో ఆంధ్రా ముందుకు రావడాన్ని తెలంగాణ నిలువరించలేకపోతున్నది. ఆంధ్ర తక్కువ ఖర్చుతో కృష్ణ, గోదావరి నీటిని తరలించుకోగలదు. తెలంగాణకు లిఫ్టులే ఆధారం, వ్యయ ప్రయాసలు ఎక్కువ. తెలంగాణ ప్రభుత్వాలు, పాలక పార్టీలు రైతాంగాన్ని, సాగునీటి సమస్యను వదిలేసి ఇతర విషయాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రజాప్రతినిధుల వ్యాపార నేపథ్యం కూడా ఇందుకు కారణం. సామరస్యపూర్వక నీటి సమస్య పరిష్కారం కోసం మూడు చర్యలు అవసరం. మొదటిది నీటి పంపిణీ. ఉమ్మడి రాష్ట్రానికి జరిగిన నీటి పంపిణీ మారాలి. కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి న్యాయం ప్రాతిపదికన నీరు పంచాలి. రెండవది ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన నిర్మాణాల వల్ల ఆంధ్రకు ప్రయోజనం కలిగింది. తెలంగాణ నీటి వినియోగానికి ఆ స్థాయి నిర్మాణాలు చేపట్టవలసిన అవసరం గుర్తించాలి. అందుకు అన్ని విధాలుగా కేంద్రం, ఆంధ్రప్రదేశ్ సహకరించాలి. మూడవది మెలికలు పెట్టకుండా, బల ప్రదర్శనతో కాకుండా కేంద్రం రాష్ట్రాల మధ్య, ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పారదర్శకతతో విస్తృతమైన చర్చ జరగాలి. దీనికంతటికీ న్యాయమే ప్రాతిపదిక కావాలి. కాలువ కింది రైతులతో ఏ విధంగానూ కాలువ లేని,బచావత్ ట్రిబ్యునల్ గడువు ముగిసి జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఏర్పడింది. సాగునీటిని రాష్ట్రాల వారీగా పంచుతున్నందున, తెలంగాణ రాష్ట్రం అయితేనే సాగునీరు దక్కుతుందని శ్రీకృష్ణ కమిటీ ముందు పాలమూరు అధ్యయన వేదిక వాదించింది, లేఖలు ఇచ్చింది. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2013 నవంబర్‌లో ఇచ్చిన తీర్పులో తెలంగాణకు న్యాయం దొరకలేదు, నీటి పంపిణీకి కోర్టులు ఎంచుకున్న 'అనుభవదారు' హక్కు అనే ప్రాతిపదికలోనే అన్యాయం ఉంది. 2014 జూన్‌లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. విభజన చట్టంలో 8995 సెక్షన్లు నీటి పంపిణీని నిరోధించే విధంగా ఉన్నాయి. తదుపరి బచావత్ ట్రిబ్యునల్ తీర్పును ప్రమాణంగా తీసుకోవాలనే వాదనలు చేస్తున్నారు. నీటి లభ్యత లేని రైతులు జీవన ప్రమాణాలలో, వాదనలో పోటీపడలేరు. సామరస్యపూర్వక చర్చల్లో బలవంతుల న్యాయమే చలామణి అవుతుంది. ఈ మాట వింటుంటే 'ఉద్ధతుల మధ్య పేదలకుండ తరమే?!' అని చిన్నప్పుడు చదువుకున్న పద్యం యాదికొస్తున్నది.భూములు సాగునీటికి నోచుకోక వివిధ రూపాలలో ఆక్రమణదారులకు, కొనుగోలుదారులకు అందివచ్చాయి. ఈ ఆక్రమణలో రైతుల కూలీల నిర్వాసితత్వం రాజధానికి పనివాళ్లను సమకూర్చింది. ఈ వైరుధ్యం పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం పుట్టింది. తెలంగాణ ప్రభుత్వాలు చేసింది తక్కువ, మాట్లాడింది ఎక్కువ. ఈ పరిస్థితిలో నల్లమల సాగర్‌ను సమర్థిస్తూ దుర్గాప్రసాద్ సామరస్యపూర్వక చర్చల ప్రతిపాదన చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశాలు తెలంగాణ హక్కును నొక్కి తెలంగాణ 299 టీఎంసీలు అంగీకరించిందని, ఇది శాశ్వత అంగీకారం అని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పు అందరికీ శిరోధార్యం కావాలని మాట్లాడుతున్నారు.

## క్యాన్సర్: అవగాహనే కాదు కార్యాచరణా అవసరమే

ఫిబ్రవరి-4 పల్లె వెలుగు

భారతదేశంలో క్యాన్సర్ నానాటికీ విస్తరిస్తోంది. ప్రతి ఏడాది 15 లక్షలకు పైగా కొత్త కేసులు నిర్ధారణ అవుతుండగా, దాదాపు 9 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2040 నాటికి ప్రతి ఏడాది కొత్త...భారతదేశంలో క్యాన్సర్ నానాటికీ విస్తరిస్తోంది. ప్రతి ఏడాది 15 లక్షలకు పైగా కొత్త కేసులు నిర్ధారణ అవుతుండగా, దాదాపు 9 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2040 నాటికి ప్రతి ఏడాది కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 20 లక్షలు దాటుతుందని, మరణాలు కూడా 12 నుంచి 15 లక్షల వరకు పెరుగుతాయని అంచనా. ప్రస్తుతం ప్రతి 9 మంది భారతీయుల్లో ఒకరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. సమస్యను మరింత తీవ్రం చేస్తున్న అంశం 60 శాతం కంటే ఎక్కువ రోగులు క్యాన్సర్ పురోగతి దశల్లో చికిత్సకు వస్తున్నారు. ఈ దశలో చికిత్స అవకాశాలు పరిమితంగా ఉంటాయి. జీవనావధి ఫలితాలు కూడా ఆశించిన స్థాయిలో ఉండటం లేదు. ప్రతి అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం రోజున, మనం అవగాహన గురించి మాట్లాడతాం. కానీ రోగులు వ్యాధి పట్ల భయంతో, నిర్లక్ష్యంతో చికిత్సకు ఆలస్యంగా వస్తున్నారు. అవగాహన మాత్రమే సరిపోవడం లేదు. ఇప్పుడు భారత్‌కు కావలసింది నిర్ణయాత్మకంగా పాటించే చర్యలు. ఈ సంవత్సరం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవ థీమ్ 'యునైటెడ్ బై యూనిక్'. ప్రామాణికమైన, ఫలితమిచ్చే చర్యల వైపు అడుగులు వేయమని ఇది దేశాలకు సూచిస్తోంది. ఈ థీమ్ ప్రతి క్యాన్సర్ ప్రయాణం ప్రత్యేకమని గుర్తించి, రోగుల అనుభవాలు, విధానాలను నిర్ణయించడంలో మార్గదర్శకంగా ఉండాలని కోరుతోంది. మాటల నుంచి నిజమైన అమలుకు మార్పుగా, ప్రకటనల నుంచి బాధ్యతాయుత చర్యలకు మారవలసిన అవసరాన్ని ఈ థీమ్ సూచిస్తోంది. మన దేశంలో క్యాన్సర్ చికిత్సకు ఇప్పటికే శక్తిమంతమైన సౌకర్యాలు ఉన్నాయి. ఆయుష్మాన్ భారత్ పథకం లక్షల మందికి అధిక వైద్య ఖర్చులు తగ్గించడంలో కీలకంగా నిలిచింది. నిధులు అందించడం మాత్రమే కాదు; కాన్సర్‌ను ముందస్తు నివారణ, ప్రారంభ దశలోనే గుర్తించాల్సి ఉంది. ఆయుష్మాన్ భారత్ కింద ఉన్న హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్స్ క్రమ పద్ధతిలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలి. రాష్ట్రాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ సమగ్రంగా అమలు కావడం లేదు. శిక్షణ లోపాలు, బలహీనమైన రిఫరల్ వ్యవస్థలు, పర్యవేక్షణ లోపం ఉంటోంది. క్యాన్సర్, డయాబెటిస్, హృదయ సంబంధ వ్యాధులు, స్ట్రోక్‌ల నివారణ నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమం(ఎన్‌పీసీడీసీఎస్) ఒక బలమైన రూపురేఖను అందిస్తున్నది. అయితే, అమలు సరిగా జరగని కారణంగా దాని ప్రభావం తగ్గింది. ఎన్‌పీసీడీసీఎస్‌ను ఆయుష్మాన్ భారత్‌తో అనుసంధానం చేయాలి. దీంతో ప్రాథమిక వైద్యం నుంచి జిల్లా ఆసుపత్రులు, తృతీయ స్థాయి కేంద్రాలకు నిరవధిక రిఫరల్ వ్యవస్థ అందుబాటులో ఉంటుంది. స్క్రీనింగ్ చేయించుకున్న ప్రతి వ్యక్తికీ అనుమానం నుంచి నిర్ధారణ వరకు, అక్కడి నుంచి చికిత్స వరకు స్పష్టంగా అనుసరించగల మార్గం ఉండాలి. పెద్ద నగరాల్లోని ఆసుపత్రుల మీద మాత్రమే భారత్ ఆధారపడకూడదు. జిల్లా ఆసుపత్రులు నిజమైన క్యాన్సర్ కేంద్రాలుగా పనిచేయాలి. ఇందుకు అంకాలజీ ప్రాథమిక విషయాల్లో శిక్షణ పొందిన డాక్టర్లు కావాలి; పాథాలజీ, ఇమేజింగ్ సేవలు పనిచేయాలి; జిల్లా ఆసుపత్రులు, పెద్ద ఆసుపత్రులతో టెలికాన్సర్ బోర్డ్స్ ద్వారా శిక్షణ కావాలి; రిఫరల్ ఎలా చేయాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలి. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించి, సరైన కేంద్రానికి రిఫర్ చేయగల సామర్థ్యం ఉండాలి. ఇలా చేయడం ప్రాణనష్టాన్ని తగ్గిస్తుంది. 'యునైటెడ్ బై యూనిక్' అనే భావన క్యాన్సర్ సంరక్షణ కేవలం వైద్యపరమైనదే కాదు, అది లోతైన మానవీయత అంశమని మనకు గుర్తుచేస్తుంది. భయం, అపఖ్యాతి (స్టిగ్మా), అయోమయం, ఆర్థిక ఆందోళనలు వంటివి, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు రాకుండా రోగులను వెనక్కు తగ్గేలా చేస్తాయి. ప్రజాకేంద్రీకృత సంరక్షణ అంటే నిజాయితీతో కూడిన, కరుణాత్మక సంభాషణ; విభిన్న వైద్య నిపుణుల సమూహ చర్చ ద్వారా నిర్ణయాలు; చికిత్సతో పాటు మానసిక, సామాజిక మద్దతు అందించడం; సమాచారంతో కూడిన నిర్ణయ స్వేచ్ఛకు గౌరవం ఇవ్వడం... వీటితో ఫలితాలు మెరుగుపడతాయి. క్యాన్సర్ ఫలితాలను మెరుగుపరచడంలో బలమైన క్యాన్సర్ రిజిస్ట్రీలు కీలకం. రోగుల సమాచారం, క్యాన్సర్ సంభవించే భౌగోళిక ధోరణులు, క్యాన్సర్ రకాలపై తులనాత్మక విశ్లేషణ ద్వారా ప్రమాద కారకాలను అంచనా వేయడం, వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నవారిని గుర్తించడంతో పాటు క్యాన్సర్ నివారణ, స్క్రీనింగ్ కార్యక్రమాలను ప్రణాళిక చేయడం సాధ్యమవుతుంది. ప్రస్తుతం దేశంలో కేవలం 38 జనాభా ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీలు మాత్రమే





ఉన్నాయి. ఇవి దేశ జనాభాలో కేవలం 10శాతం మందిని మాత్రమే కవర్ చేస్తున్నాయి. విచారకరమైన విషయం ఏమిటంటే, వీటిలో ఎక్కువ భాగం పట్టణ ప్రాంతాల్లోనే ఉండగా, గ్రామీణ ప్రాంతాలకు అంకితమైనవి కేవలం రెండు మాత్రమే. సేకరించే డేటా నాణ్యతను నిర్ధారించడంలో ఈ రిజిస్ట్రీలు నిధుల కొరత కారణంగా పరిమితులు ఎదుర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ జనాభా ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీ ఒక్కటి కూడా లేదు. ఆసుపత్రుల్లో నమోదయ్యే క్యాన్సర్ రోగుల వివరాలకే పరిమితమైన 268 ఆసుపత్రి ఆధారిత క్యాన్సర్ రిజిస్ట్రీలు ఉన్నా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరిన్నిరాదీజ=లను ఏర్పాటు చేసి, సమర్థవంతంగా పనిచేయించాలి. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమంపై పార్లమెంటరీ స్థాయి కమిటీ 2022 సెప్టెంబర్‌లో క్యాన్సర్‌ను 'నోటిఫైయబుల్ వ్యాధి'గా వర్గీకరించాలని సిఫార్సు చేసింది. అయితే, ఇది ఇప్పటివరకు వాస్తవరూపం దాల్చలేదు. క్యాన్సర్‌ను 'గుర్తించదగిన వ్యాధి'గా ప్రకటించడం వల్ల క్యాన్సర్ మరణాలపై బలమైన, సమగ్ర డేటాబేస్‌ను ఏర్పాటు కావడమే కాకుండా, దేశంలో ఈ వ్యాధి సంభవించే స్థాయి, వ్యాప్తిని కచ్చితంగా నిర్ధారించడంలో సహాయపడుతుంది. భారతదేశం స్పష్టమైన లక్ష్యాలు, కాలపరిమితులను నిర్ధారించుకోవాలి. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం లక్ష్యంగా పెట్టుకోవాలి. జిల్లా స్థాయిలో నిర్ధారణ, రిఫరల్ సేవలు అందుబాటులో ఉండాలి. క్యాన్సర్ చికిత్స కారణంగా కుటుంబాలు ఎదుర్కొనే తీవ్రమైన ఆర్థిక భారాన్ని నివారించాలి. క్యాన్సర్‌పై అవగాహన ప్రజల్లోకి ఇప్పుడిప్పుడే వెళ్తోంది. ఇకపై మన ప్రతిస్పందనను నిర్వచించాల్సింది కార్యాచరణే. ప్రతి క్యాన్సర్ ప్రయాణం ప్రత్యేకమైనదని మనం విశ్వసిస్తే, ప్రారంభ దశలో గుర్తించి కాపాడిన ప్రతి జీవితం మన విజయానికి కొలమానం కావాలి. భారతదేశం అవగాహన నుంచి కార్యాచరణ వైపు దృఢంగా ముందుకు సాగాలి.

## ఆంధ్రకు మేలు చేసిన కేంద్ర బడ్జెట్-గందరగోళంలో పడ్డ ఐటీ రంగం

ఫిబ్రవరి-4 పల్లె వెలుగు

సంవత్సర కాలంగా పట్టిపీడిస్తున్న భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల నుంచి భారతదేశాన్ని రక్షించుకోవడానికి చేసిన ప్రయత్నంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూడాలి. గందరగోళంలో పడ్డ ఐటీ రంగం; ట్రంప్ హెచ్1బి సమస్యలు; ఉత్పాదక రంగంలో తగ్గిన వృద్ధి, తగ్గిన పన్ను ఆదాయం; అమెరికా, చైనా ఆంక్షలు, ట్రంప్ టారిఫ్‌లు వంటి సమస్యలతో, గత 20 ఏళ్లుగా భారతదేశం అంతగా అలవాటుపడని పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గాలు వెతికిన కేంద్ర బడ్జెట్ ఇది. అమెరికా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాల్సిన తక్షణ అవసరాన్ని గుర్తించిన బడ్జెట్ ఇది.దేశ ఆదాయం తగ్గింది. ఫలితంగా ప్రధాన రంగాల మీద పెట్టిన వ్యయం కూడా తగ్గింది. అంచనా వేసిన 14.38 లక్షల కోట్ల రూపాయల నుంచి ఆదాయపు పన్ను వసూళ్లు 1.26 లక్షల కోట్లు తక్కువ. జీఎస్టీ శ్లాబుల తగ్గింపుతో, 1.31 లక్షల కోట్ల రూపాయల లోటు ఏర్పడింది. కేవలం కార్పొరేట్ పన్నుల ద్వారా అదనంగా వచ్చిన రూ.27,000 కోట్లు, ఎక్సైజ్ పన్నుల ద్వారా అదనంగా వచ్చిన రూ.19,500 కోట్లు, కస్టమ్స్ సుంకాల ద్వారా అదనంగా వచ్చిన రూ.18,250 కోట్లు మాత్రమే ప్రభుత్వానికి ఊరటనిచ్చాయి. ఫలితంగా, 202526 బడ్జెట్‌లో అంచనా వేసిన మొత్తం వ్యయం రూ.1,00,503 కోట్లు తక్కువగా ఉంది. మూలధన వ్యయం కూడా రూ.25,335 కోట్లు తక్కువగా ఉంది. విద్య, వ్యవసాయం వంటి రంగాలలో రూ.6,300 కోట్లు తక్కువ ఖర్చు చేశారు. గ్రామీణాభివృద్ధి వ్యయం రూ.53,067 కోట్లు, పట్టణాభివృద్ధి వ్యయం రూ.39,573 కోట్లు తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంపై వ్యయం కూడా రూ.3,686 కోట్లు తక్కువగా ఉంది. భారతదేశానికి ఇరవయ్యేళ్ళుగా సురక్షితమైన రంగంగా ఉన్న ఐటీ అకస్మాత్తుగా గందరగోళంలో పడింది. ట్రంప్ విధించిన హెచ్1బి ఆంక్షల వల్ల భారత ఐటీ నిపుణులు నిజంగానే కొంత ప్రాభవాన్ని కోల్పోయారు. జీఎస్టీ శ్లాబులను తగ్గించినా ఉత్పాదక రంగంలో ఎలాంటి వేగవంత వృద్ధి కనిపించలేదు. దీంతో ప్రభుత్వానికి పన్ను ఆదాయం తగ్గింది. ఆర్థిక మంత్రి దేశీయ బలహీనతలను పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఇప్పటివరకు దృష్టి పెట్టని కొత్త రంగాలపై దృష్టి సారించారు. ఖాదీ, చేనేతతో సహా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను (మీవీజు) లక్ష్యంగా చేసుకుని సమన్వయం చేసే ప్రయత్నం చేశారు. వస్త్రాలు, బయో ఫార్మా, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, క్యాపిటల్ గూడ్స్, కంటైనర్లు మొదలైన ఏడు రంగాలకు మద్దతు ఇవ్వడం, ఇటీవలి సంవత్సరాలలో అంతగా విజయవంతం కాని 'ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల'ను దాటి ముందుకు వెళ్లడానికి చేసిన ఒక మంచి ప్రయత్నం. బడ్జెట్‌లో వస్త్ర, తోలు, సముద్ర ఉత్పత్తుల రంగాలకు మద్దతు ఇచ్చే చర్యలు, యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు నేపథ్యంలో చేసిన ప్రయత్నంగా చూడాలి. సెమీకండక్టర్ మిషన్ 2.0కు మద్దతు ఇవ్వడం ప్రపంచ వాల్యూ చెయిన్లపై, ముఖ్యంగా చైనా, అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నం. ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు, అసెంబ్లింగ్ పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం స్పష్టంగా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఉద్దేశించినది. అరుదైన ఖనిజాల విషయంలో కూడా ఇదే పరిస్థితి. దీనికోసం మంత్రి ఖనిజ సంపన్న రాష్ట్రాలైన ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ గుండా వెళ్లే ఒక ప్రత్యేక "అరుదైన ఖనిజాల భూముల కారిడార్" పథకాన్ని తెచ్చారు. ఇది అరుదైన ఖనిజాల తవ్వకం, ప్రాసెసింగ్, తయారీని ప్రోత్సహిస్తుంది. బ్యాటరీ నిల్వ కోసం లిథియం అయాన్ సెల్స్‌పై పన్ను మినహాయింపులు కూడా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ప్రతిపాదించినవే. 202627 కేంద్ర బడ్జెట్‌లో, ఉత్పత్తి రంగ పునరుజ్జీవనం కోసం కొత్త రంగాలపై దృష్టి సారించినా, ఆంధ్రప్రదేశ్‌కు సరైన వాటా లభించినట్లే కనిపిస్తోంది. అరుదైన ఖనిజ భూముల కారిడార్ వెళ్లే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉండటం మన అదృష్టం. అయితే, దానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం లభించడం... కీలక ఖనిజాల తవ్వకంప్రాసెసింగ్‌పరిశోధనలో శ్రమశక్తి ఆధారిత ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఈ పథకం కోసం కేటాయించిన రూ.7,280 కోట్లలో ఆంధ్రప్రదేశ్‌కు గణనీయమైన వాటా లభించనుంది. అధిక వేగవంతమైన రైలు అనుసంధానం... దక్షిణాది ఎంతగా అభివృద్ధి చెందిందో, మరింత వేగవంతమైన




అనుసంధానం ఎంత అవసరమో తెలియజేస్తుంది.బడ్జెట్‌లో వస్త్ర, తోలు, సముద్ర ఉత్పత్తుల రంగాలకు మద్దతు ఇచ్చే చర్యలు, యూరోపియన్ యూనియన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలు నేపథ్యంలో చేసిన ప్రయత్నంగా చూడాలి. సెమీకండక్టర్ మిషన్ 2.0కు మద్దతు ఇవ్వడం ప్రపంచ వాల్యూ చెయిన్లపై, ముఖ్యంగా చైనా, అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నం. ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు, అసెంబ్లింగ్ పరిశ్రమలకు మద్దతు ఇవ్వడం స్పష్టంగా చైనాపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఉద్దేశించినది. అరుదైన ఖనిజాల విషయంలో కూడా ఇదే పరిస్థితి. దీనికోసం మంత్రి ఖనిజ సంపన్న రాష్ట్రాలైన ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ గుండా వెళ్లే ఒక ప్రత్యేక "అరుదైన ఖనిజాల భూముల కారిడార్" పథకాన్ని తెచ్చారు. ఇది అరుదైన ఖనిజాల తవ్వకం, ప్రాసెసింగ్, తయారీని ప్రోత్సహిస్తుంది. తక్కువ ఖర్చు చేశారు. గ్రామీణాభివృద్ధి వ్యయం రూ.53,067 కోట్లు, పట్టణాభివృద్ధి వ్యయం రూ.39,573 కోట్లు తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంపై వ్యయం కూడా రూ.3,686 కోట్లు తక్కువగా ఉంది.బ్యాటరీ కొత్తగా ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో హైదరాబాద్‌బెంగళూరు, చెన్నైబెంగళూరు కారిడార్ల ద్వారా రాష్ట్రం బహుళ ప్రయోజనం పొందుతూ ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాలైన రాయలసీమ, కోస్తాంధ్రల గుండా వెళ్తూ రాష్ట్రాన్ని మిగతా దేశంతో అనుసంధానించడాన్ని మెరుగుపరుస్తాయి.

# సమస్యల పరిష్కారానికి విద్యుత అదాలత




పల్లె వెలుగు ఫిబ్రవరి 4

విద్యుత సమస్యల పరిష్కార వేదిక విద్యుత అదాలత అని సీజీఆర్ఎఫ్ చైర్మన శ్రీనివాస ఆంజనే య మూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని విద్యుత డివిజన కార్యాలయ ఆవర ణంలో బుధవారం విద్యుత అదాలత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినియోగదారుల నుంచి విద్యుత సమస్యలు తెలుసు కునేందుకు ప్రభుత్వం చేపట్టిన మంచి పరిష్కార వేదిక విద్యుత అదాలత అన్నారు. ఇక్కడ ఫిర్యాదులను స్వీకరించి వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కో రారు. ఈ సందర్భంగా 16 మంది విద్యుత వినియోగదారులు వారి ఫి ర్యాదులను రాతపూర్వకంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత శాఖ ఈఈ శ్రీకృష్ణదేవ, ఏడిఈలు ఓబులేసు, వరప్రసాద్‌రెడ్డి, ఏఈలు చిన్నకృష్ణ, శ్రీనివాస్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు. నిర్వీర్యం చేసేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ‘బడ్జెట్‌లోని కేటాయింపులు పరిశీలిస్తే మధ్యతరగతి ప్రజల నుండి వసూలు చేసే వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ.14.66 లక్షలుగా ఉంగా.. కార్పొరేట్ పన్నులు రూ.12.31 లక్షల కోట్లుగా ఉన్నాయి. వ్యక్తిగత పన్ను ఆదాయం కంటే కార్పొరేట్ పన్నులు తక్కువగా ఉండటం ప్రభుత్వ తిరోగమన విధానాలకు నిదర్శనం. వేతన జీవులపై భారాన్ని మోపుతూ.. కార్పొరేట్లకు మ్యాట్ తగ్గింపు వంటి రాయితీలు ఇవ్వడం గమనార్హం.” అని బెఫీ తన ప్రకటనలో పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం.. సాధారణ రైళ్లు అపరిశుభ్రంగా, రద్దీగా మారుతున్నా పట్టించుకోలేదని, సీనియర్ సిటిజన్ల రాయితీలను పునరుద్ధరించకపోవడం దారుణమని పేర్కొంది. రైల్వే రంగంలో సాధారణ ప్రయాణికులను విస్మరించి కేవలం ధనికులకే పరిమితమయ్యే ఖరీదైన హైస్పీడ్ రైల్ కారిడార్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై బెఫీ అసహనం వ్యక్తం చేసింది. అదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు, విపక్ష పాలిత రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లను ఈ బడ్జెట్‌లో తీవ్రంగా నిర్లక్ష్యంగా చేశారని విమర్శించింది. కార్పొరేట్‌ల లూటీకి చట్టబద్ధత. ప్రభుత్వ రంగ బ్యాంకుల బ్యాలెన్స్ షీట్లు మెరుగుపడ్డాయని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ బడా కార్పొరేట్ ఎగవేతదారుల నుంచి బకాయిల వసూలుపై బడ్జెట్ మౌనంగా ఉందని బెఫీ విమర్శించింది. బ్యాంక్ దివాలా చట్టం (ఐబిసి) పేరుతో కార్పొరేట్లకు చేస్తోన్న భారీ రుణాల మాఫీ ద్వారా ప్రజల సొమ్మును కార్పొరేట్లు లూటీ చేయడానికి చట్టబద్ధత కల్పిస్తున్నట్లు ఉందని ఆరోపించింది. క్రోనీ క్యాపిటలిజం వల్ల ఏర్పడిన మొండి బకాయిలకు బ్యాంక్ ఉద్యోగులను, ప్రభుత్వ రంగ బ్యాంకులను బాధ్యులను చేయడం సరికాదని పేర్కొంది. బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సి)లు, ఫిన్‌టెక్ కంపెనీలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. దీనివల్ల ప్రయివేటు సంస్థలు లాభదాయకమైన వ్యాపారాలను చేజిక్కించుకుంటున్నాయని, ప్రభుత్వ బ్యాంకులు మాత్రం కేవలం సామాజిక బాధ్యతలు, అధిక రిస్క్ ఉన్న లావాదేవీలకు పరిమితమవుతున్నాయని పేర్కొంది. ప్రభుత్వ ఈ ద్వంద్వ విధానం బ్యాంకుల జాతీయీకరణ లక్ష్యాన్నే దెబ్బతీస్తోందని, బడ్జెట్ ప్రకటనల తర్వాత ప్రభుత్వ బ్యాంకుల షేర్లు పడిపోవడమే దీనికి నిదర్శనమని తెలిపింది. బ్యాంక్‌ల్లో సిబ్బంది కొరతపై మౌనం ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రయివేటీకరణకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్ ఉందని బెఫీ పేర్కొంది. పిఎస్‌బిలను కేవలం ఆదాయం పిండుకునే వనరులుగా చూస్తూ.. వాటిని ప్రయివేటీకరణ వైపు నడిపించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంకుల్లో సిబ్బంది కొరత, పని ఒత్తిడి వంటి అంశాలపై బడ్జెట్ మౌనంగా ఉందని తెలిపింది. కార్పొరేట్‌ల మొండి బకాయిల బ్యాంక్ దివాలా చట్టం (ఐబిసి) పేరుతో కార్పొరేట్లకు చేస్తోన్న భారీ రుణాల మాఫీ ద్వారా ప్రజల సొమ్మును కార్పొరేట్లు లూటీ చేయడానికి చట్టబద్ధత కల్పిస్తున్నట్లు ఉందని ఆరోపించింది.వసూలుపై స్పష్టత లేదని పేర్కొంది. బ్యాంకుల నుండి భారీగా డివిడెండ్లు ఆశిస్తూ వాటి ఆర్థిక పునాదులను కేంద్రం బలహీనపరుస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు దెబ్బ..బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు భారీగా కోతలు విధించారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఆహార సబ్సిడీలలో కోత విధించడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుందని బెఫీ హెచ్చరించింది. నిరుద్యోగం వంటి కీలక సమస్యలను విస్మరించిన ఈ కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌ను వ్యతిరేకించాలని, ఆర్థిక అసమానతలకు కారణమయ్యే ఇటువంటి విధానాలపై సామాన్య ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని బెఫీ పిలుపునిచ్చింది.

# జాతికి తలవంపులు తెచ్చే మాటలు

తెనాలి :పల్లె వెలుగు ఫిబ్రవరి 4

తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో హద్దులు చెరిగిపోతున్నాయి. ముతక భాషే వాడుక భాషగా మారింది. ఆయా పార్టీల ముఖ్య నాయకులకు ఒకరి పొడ మరొకరికి గిట్టడం లేదు. పరస్పరం గౌరవించుకునే సంస్కృతి. ప్రజారోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, వైద్య ఆరోగ్య శాఖలో సంస్కరణలకు నాంది పలికిందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. జాతీయ అంధత్వ నివారణ దినోత్సవంలో పాల్గొనేందుకు తెనాలి వచ్చిన ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి తెనాలిలోని జిల్లా వైద్యశాలను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వివిధ విభాగాల్లో అందుతున్న సేవలను వారి ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయి నుండి పైస్థాయి వరకు సంస్కరణలు చేపట్టిన ఫలితంగా అవుట్ పేషంట్ 20 శాతం, ఇన్ పేషంట్ 14 శాతం పెరిగిందని అన్నారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అవినీతి కూడా తగ్గింది అన్నారు. ఆయుష్ విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు హాస్పిటల్స్ మంజూరు కాగా తెనాలికి ఒకటి మంజూరు చేశామని, బ్లడ్ కాంపోనెంట్ సపరేటర్ కూడా వైద్యశాలకు అందిస్తున్నామన్నారు. కూడా అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలలో సౌకర్యాలు పూర్తిస్థాయిలో మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ





సౌరబ్ గౌర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, వైద్యారోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కె.పద్మావతి, ఎన్‌సిసిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ నాయక్, ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ కె.శ్రీనివాస్, ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వైద్య బృందం పాల్గొన్నారు.

# అది ‘మగస్వామ్యం’ కాదు, ధనస్వామ్యం!

పల్లె వెలుగు ఫిబ్రవరి 4

1) పురుషులైనా, స్త్రీలైనా వేసుకునే బట్టల్ని తయారు చేయించేది ఎవరు? బట్టల పెట్టుబడిదారులే! కొంత ధనం పెట్టి, అనేక రెట్ల ధనాన్ని లాభాలుగా సంపాదించడమే పెట్టుబడిదారీ విధానం. దాన్నే ‘ధన స్వామ్యం’ అంటారు. పెట్టుబడిదారులు, ధనాన్ని ఒకరికంటే మించి ఒకరు పోటీలు పడి సంపాదించడానికే, అనేక రకాల వికృత వ్యాపార మార్గాలు! ఫాషన్ టెక్నాలజీ పేరుతో కోర్సులు! ఫాషన్ షోలు! అందాల పోటీలు! ఆ ప్రదర్శనల్లో, పోటీల్లో వేసుకునే బట్టలు వందల రకాలు. వాటన్నిటినీ తయారు చేయించి మార్కెట్లోకి వదిలేది బట్టల పెట్టుబడిదారులే! పైగా, ఎప్పుడూ ఒకే రకం కాదు. ఫాషన్లు నిరంతరం మారుతూ ఉండాలి. వీటన్నిటినీ, సినిమాల్లో నటీనటులతో ధరింపజేసి ఊరుకోరు. బయట, వ్యాపార ప్రకటనల్లో, దుస్తుల దుకాణాల ప్రారంభోత్సవాలలో, సినిమాల ప్రొమోషన్ల సభల్లో, సినిమా తారలతోనో, మోడల్స్ తోనో తొడిగించి, వాటిని ఆకర్షణీయమైన సరుకులుగా చూపి, జనాల చేత కొనిపించి, ధనం సంపాదించాలనే ‘ధనస్వామ్య సిద్ధాంతం’ ఇది. ఈ సిద్ధాంతాన్ని, దుకాణాలూ, పత్రికలూ, టీవీలూ, సినిమాలూ, ఇంకా అనేక రకాలైన ప్రచార సాధనాలు ఒక అంటువ్యాధిలాగా జనాలలో వ్యాపింపజేస్తున్నాయి. దీని ప్రభావంలో, ఆడామగా, చిన్నాపెద్దా అందరూ వయసు, ప్రాంతం, దేశం,



కుల మతాలతో సంబంధం లేకుండా లొంగిపోతున్నారు.అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, యలమంచిలి, నాతవరం, నక్కపల్లి ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించారు. పోలవరం జిల్లాలోని రాజవొమ్మంగి, రంపచోడవరం, అడ్డతీగల, గంగవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు. కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, జగ్గంపేట, కోటనందూరు, కాకినాడ రూరల్, కాకినాడ కేంద్రాల్లోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. సార్వత్రిక సమ్మెలో పాల్గొంటున్నట్లు సిడిపిఒలకు నోటీసులు ఇచ్చారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, రామచంద్రపురం, ముమ్మిడివరంలో ధర్నా చేశారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి, నల్లజర్ల, చాగల్లులో ఆందోళన నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తాడిమర్రి, పెనుకొండ, ముదిగుబ్బ, బుక్కపట్నం రాయదుర్గం తదితర ప్రాంతాల్లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలు అర్బన్ పిహెచ్‌సిలలో మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు వెంకటేశ్వర సెంటర్లో బడ్జెట్ పత్రాలు దహనం చేశారు. పెంటపాడులో ప్రజా సంఘాల కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఆచంటలోని సిఐటియు కార్యాలయం నుంచి కచేరీ సెంటర్ వరకూ నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఏలూరు జిల్లా నూజివీడు టౌన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద, పెదపాడులో సిడిపిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. జంగారెడ్డిగూడెం, భీమడోలు, కైకలూరులో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. నంద్యాల జిల్లాలోని గడివేముల, పాణ్యం, బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. సిడిపిఒలకు వినతిపత్రాలు అందజేశారు. కాకినాడ జిల్లాలోని పెద్దాపురం, జూపాడుబంగ్లా, ఆత్మకూరు, కొత్తపల్లి, బండి ఆత్మకూరు తదితర మండల కేంద్రాల్లో సమ్మె నోటీసులు పిహెచ్‌సి వైద్యాధికారులకు అందజేశారు. సమ్మె నోటీస్ ఇచ్చారు.

# గులాములే తప్ప, ‘ఆజాద్’లు లేని కాంగ్రెస్

పల్లె వెలుగు ఫిబ్రవరి 4




కృత్రిమ మేధస్సుతో ప్రపంచం పరుగులు పెడుతున్న వేళ.. విద్యావ్యవస్థలో తక్షణ మార్పులు అత్యవసరమని ఇటీవల మైక్రోబయల్ బయోటెక్నాలజీలో ప్రచురించిన పత్రం పేర్కొంటోంది. కంఠస్థం చేయడం నుండి స్వతంత్ర, విశ్లేషణాత్మక ఆలోచనవైపు వ్యవస్థ మారాలని అది స్పష్టం చేసింది. ‘ఇప్పుడు మానవాళికి వైరస్‌లు కనిపించని ముప్పు కాదు. అంతకంటే వేగంగా వ్యాప్తి చెందుతున్న తప్పుడు సమాచారమే పెద్ద ప్రమాదంగా వాటిల్లింద’ని శాస్త్రవేత్తలు ఆ పత్రంలో పేర్కొన్నారు. అయితే అసలు ‘విద్యావ్యవస్థకి, మైక్రోబయాలజీ శాస్త్రవేత్తలకి సంబంధం ఏమిటి?’ అనే ప్రశ్న ప్రతి ఒక్కరికీ వస్తుంది. ప్రస్తుత ఇంటర్నెట్ యుగంలో సోషల్ మీడియా వార్తల నుండి ‘ఎఐ’ జనరేటెడ్ కంటెంట్ వరకు ప్రతి ఒక్కటీ అధికంగా నకిలీ వార్తలని వ్యాపింపజేస్తున్నాయి. ఈ పరిణామం చాపకింద నీరులా సమాజాన్ని స్పష్టంగా ఆలోచించే, తెలివైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ”ఫ్లూ’కి అడ్డుకట్ట వేయాలంటే చేతులు శుభ్రం చేసుకోవాలి. ఈ ప్రాథమిక మార్పే ఇప్పుడు విద్యావ్యవస్థలో అవసరం’ అని ప్రపంచ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ‘ఆ మార్పు ప్రాథమిక లక్షణం పిల్లలకి విమర్శనాత్మక ఆలోచనలని నేర్పడం. పిల్లల ప్రాథమిక దశ నుండే ఇది అమలుచేస్తే, క్రమేణా పిల్లల్లో ‘మానసిక పరిశుభ్రత’ అలవడుతుంద’ని వారు సూచిస్తున్నారు. విద్యా సంస్కరణలు కావాలి : శాస్త్రవేత్తల పిలుపు. సూక్ష్మ జీవశాస్త్రవేత్తలతో సహా అంతర్జాతీయ విద్యావేత్తల బృందం ‘పీర్-రివ్యూడ్ జర్నల్’ మైక్రోబయల్ బయోటెక్నాలజీలో ప్రచురించిన ఆ సంపాదకీయం ప్రకారం.. ‘లోతైన, విమర్శనాత్మక, వ్యవస్థ-ఆధారిత ఆలోచనను పెంపొందించు కోవడం ఇకపై ఐచ్ఛికం కాదు. వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం, ఆరోగ్య సంక్షోభాలు వంటి ప్రపంచ సవాళ్లని ఎదుర్కొంటున్న ఈ కాలంలో ఇది అవసరం. విద్యాబోధన, సమాచారాన్ని బదిలీ చేయడానికి మాత్రమే కాకుండా తార్కికం, ఉత్సుకత, చురుకైన పాత్ర పెంపొందించేదిగా ఉండాలి. తరగతి గదిలో ఈ ప్రక్రియ వీలైనంత వేగంగా ప్రారంభం కావాలి. సాంకేతికత ఆలోచనా సామర్థ్యాన్ని మొద్దుబారుస్తోంది. ‘ఎఐ ఆధారిత, సోషల్‌మీడియా తప్పుడు సమాచారాలు సరిగ్గా ఆలోచించే, హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని మొద్దు బారిస్తోంది’ అని ఆస్ట్రేలియాలోని ఫ్లిండర్స్ విశ్వవిద్యాలయ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ జేక్ రాబిన్సన్ ఆ పత్రంలో పేర్కొన్నారు. ‘డిజిటల్ తప్పుడు సమాచార ప్రవాహాలు ప్రజారోగ్యానికి హాని కలిగిస్తాయ’ని కూడా ఆయన హెచ్చరిస్తు న్నారు. రాబిన్సన్ అభిప్రాయం ప్రకారం ఆ పరిణామా లు ఇప్పటికే కనిపిస్తున్నాయి. పెరుగుతున్న అసత్య ప్రచారాలు, పేలవమైన వివేచన, వ్యాక్సిన్ల నుండి వాతావరణ మార్పు వరకు పలు అంశాలపై శాస్త్రీయ ఆధారాలని తిరస్కరించడం బాగా పెరిగింది. విమర్శనాత్మక ఆలోచనల గురించి రాబిన్సన్ ఇలా వివరించారు. ‘ఎందుకు’ అని అడగడం దీని ప్రాథమిక లక్షణం. అంటే సాక్ష్యాలతో కూడిన వివరణలని డిమాండ్ చేసే అభ్యసనం ఇప్పుడు విద్యావ్యవస్థలో కావాలి. ఈ అభ్యసనం తప్పుడు ప్రచారాలు, అసత్య కథనాలు, సోషల్ మీడియా ఒత్తిళ్లకి వ్యతిరేకంగా ఒక కవచంలా ఉంటుందని ఆయన అభివర్ణించారు. మైక్రోబయోలజిస్టులు ఈ విషయంలో ఎందుకు ముందున్నారంటే, విద్యావ్యవస్థలో సూక్ష్మజీవశాస్త్ర నిపుణుల చొరవ వింతగా అనిపించవచ్చు. అయితే కనిపించే సంఘటనలు, గుర్తుంచుకున్న సమాచారంపై దృష్టి సారించే అధ్యయనాల మాదిరి కాకుండా ఈ శాస్త్రం భిన్నమైంది. సూక్ష్మ జీవులు, వైరస్‌లు, ప్రత్యక్షంగా గమనించలేనివి, దూరదృష్టి గల పరిణామాలని కలిగి ఉన్న పర్యావరణ పరస్పర చర్యలపై తర్కించ డాన్ని ఇది విద్యార్థులకి నేర్పుతుంది. అంటే కనిపించని వైరస్‌లు వ్యాధిని ఎలా వ్యాప్తి చేయగలవో.. అలాగే అల్గోరిథమ్‌లు, ఆన్‌లైన్ అసత్య ప్రకటనల వ్యాప్తి, కనిపించని శక్తులుగా మారి ఆలోచనలని, ప్రవర్తనలని రూపొందిస్తాయని పిల్లలు అర్థం చేసుకోవచ్చు. ఈ పద్ధతిని సూక్ష్మ జీవుల నుండి అల్గోరిథంల వరకు ‘ఇంటర్నేషనల్ మైక్రోబయాలజీ లిటరసీ ఇనిషియే టివ్’ రూపొందించిన విద్యావేదిక మైక్రోచాట్స్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యవేక్షిస్తున్నారు. ఈ విధానంలో ఆహార క్షీణత, పరిశుభ్రత, కిణ్వప్రక్రియ, వ్యాధి ప్రసారం వంటి రోజువారీ భావనలని బోధిస్తారు. ‘ఈ అనుభవాలని విద్యార్థులు తార్కికతకి అనుసంధానించడం వల్ల వారిలో విమర్శానాత్మక ఆలోచనలు పెరుగుతాయి. ఈ ప్రభావం వాళ్లని అంత తేలికగా అసత్యాల వైపు ఆలోచించనీయదు. ఈ డిజిటల్ యుగంలో ఇది కీలకమైన నైపుణ్యంగా ఉండాలి’ అని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. భారతదేశంలో ఇది అవసరం. భారతదేశం వంటి ప్రపంచ దక్షిణ దేశాల్లో ఈ మార్పు అత్యంత ముఖ్యమైనదని శాస్త్రవేత్తలు గట్టిగా చెబుతున్నారు. ‘ఇక్కడ సైన్స్ విద్య తరచూ భావనాత్మక అవగాహన కంటే కంఠస్థం చేయ డానికే ప్రాధాన్యత ఇస్తుంది. తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తున్న ఈ కాలంలో తార్కిక జ్ఞానంతో, విమర్శానాత్మక ఆలోచనలతో శిక్షణ పొందిన పిల్లలు అంత త్వరగా ప్రలోభాలకి గురికారు’. చిన్న వయసులో ఈ శిక్షణ సాధ్యమేనా! పాఠ్యపుస్తకాలని తిరిగి రాయడానికి బదులుగా ‘ఏం ఆలోచిచాలి?’ ‘ఎలా ఆలోచించాలి?’ అనే దాని వైపు దృష్టి మరల్చడమే దీనికి పరిష్కారం అని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. వయసుకి తగిన అభ్యాస అనుభవాలు, పిల్లలు అడిగే ప్రశ్నలకి వివరాణాత్మక సమాధానాలు, అలవాట్లు వంటి వాటి ద్వారా ఈ ఆలోచనలని పెంపొందించు కోవచ్చని వారు నమ్ముతున్నారు. విమర్శానాత్మక ఆలోచన ప్రజారోగ్యం. ఈ విధానం విద్యార్థులని బూటకపు వార్తల నుండి రక్షించగలదా? సోషల్ మీడియా ఒత్తిడిని ఎదుర్కొనగలదా? ‘కఠిన’ శాస్త్రాల వైపు మళ్లించ గలదా? అని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆశ్చర్యపోవచ్చు. అయితే ఈ ప్రశ్నలకి శాస్త్రవేత్తలు ‘అవును’ అని సమాధానం చెబుతున్నారు. ప్రశ్నించడానికి, విమర్శానాత్మకంగా విశ్లేషించడానికి, ఊహించుకోవడానికి, సానుభూతి చూపడానికి వీలు కల్పించే సామర్థ్యాలని పిల్లల్లో అభివృద్ధి చేయాలి. ఇప్పుడు విద్యాపరమైన లగ్జరీ కంటే ప్రజారోగ్య అత్యవసరానికి ఈ ‘విమర్శానాత్మక ఆలోచన’ కీలకం అని శాస్త్రవేత్తలు నొక్కి చెబు తున్నారు. కల్పిత కథనాల ఈ యుగంలో ఈ ఆలోచనను పరిశుభ్రతతో సమానంగా చూడాలి. ఇది మానసిక, సామాజిక, పౌర ఆరోగ్యానికి అవసరమైన ప్రాథమిక రక్షణ చర్య’ అని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
గురువారం 05-02-2026

## సంపాదకీయం

# పాకిస్థాన్‌ను ముంచిన మతమౌఢ్యం



అమెరికా కరెన్సీకి పోటీగా చైనా అడుగులు. 'కియుషి'లో జిన్‌పింగ్ కీలక వ్యాసం బీజింగ్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న అమెరికా డాలర్ కోటను బద్దలుకొట్టడానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. చైనా కరెన్సీ అయిన 'యువాన్'ను అంతర్జాతీయ స్థాయిలో అత్యంత 'బలమైన కరెన్సీ'గా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే కాకుండా, యువాన్‌ను 'గ్లోబల్ రిజర్వ్ కరెన్సీ'గా మార్చడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కమ్యూనిస్ట్ పార్టీ అధికారిక పత్రిక 'కియుషి'లో ప్రచురితమైన ఒక వ్యాసంలో జిన్‌పింగ్ ఈ విషయాలను వెల్లడించారు. ఆ వ్యాసంలో జిన్‌పింగ్ అమెరికా డాలర్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. కానీ ఉద్దేశం మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం, పెట్టుబడులు, విదేశీ మారక ద్రవ్య మార్కెట్లలో యువాన్ వాడకాన్ని భారీగా పెంచాలని ఆయన సూచించారు. చైనాను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా మార్చడానికి 'బలమైన కరెన్సీ' అత్యవసరమని తేల్చిచెప్పారు. పెద్దదే, కానీ బలం చాలదు. ప్రస్తుత చైనా ఆర్థిక పరిస్థితిపై జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ''ప్రపంచంలో బ్యాంకింగ్ ఆస్తులు, విదేశీ మారక నిల్వలు, క్యాపిటల్ మార్కెట్ పరిమాణంలో చైనా అగ్రగామిగా ఉంది. మనది చాలా పెద్ద దేశం. కానీ ఆర్థికంగా ఇంకా 'బలమైన' దేశంగా మారాలి. చైనాను నిజమైన ఫైనాన్షియల్ పవర్ హౌస్‌గా మార్చడం అనేది ఒక దీర్ఘకాలిక ప్రక్రియ" అని ఆయన పేర్కొన్నారు. అయితే అమెరికా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి చైనా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ బ్యాంకింగ్ లావాదేవీల నెట్‌వర్క్ 'స్విఫ్ట్' అమెరికా గుప్పెట్లో ఉంది. దీనికి పోటీగా చైనా, రష్యాలు కలిసి 'సిప్స్' (సీఐపీఎస్- క్రాస్-బోర్డర్ ఇంటర్‌బ్యాంక్ పేమెంట్ సిస్టం)ను ప్రోత్సహిస్తున్నాయి. రష్యా నుంచి ఆయిల్, గ్యాస్ కొనుగోలులో చైనా ఇప్పుడు యువాన్‌నే వాడుతోంది. గత ఏడాది చైనా తన మొత్తం 6.2 ట్రిలియన్ డాలర్ల విదేశీ వాణిజ్యంలో, దాదాపు మూడో వంతు వాణిజ్యాన్ని సొంత కరెన్సీలోనే జరిపింది. ఇప్పటికే 50 దేశాలతో ఒప్పందాలు. చైనా తన కరెన్సీని ప్రపంచవ్యాప్తం చేయడానికి వేగంగా పావులు కదుపుతోంది. స్థానిక కరెన్సీలలో వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి ఇప్పటికే 50 దేశాలతో చైనా 'కరెన్సీ స్వాప్' ఒప్పందాలు కుదుర్చుకుంది. యువాన్ విలువను పెంచేందుకు ప్రయత్నిస్తోంది. అయితే, అంతర్జాతీయ విశ్లేషకుల ప్రకారం, యువాన్ విలువ ఇంకా డాలర్‌తో పోలిస్తే 25 శాతం తక్కువగానే ట్రేడ్ అవుతోంది. అయితే చైనా సెంట్రల్ బ్యాంక్ 'యువాన్' విలువ సాపేక్షంగా స్థిరంగా ఉండాలని కోరుకుంటోంని, తన కరెన్సీ విలువ వేగంగా పెరగడం పట్ల చాలా అప్రమత్తంగా ఉందని పరిశీలకులు చెబుతున్నారు. ట్రంప్ వార్నింగ్ బీజింగ్, మాస్కోలు ఇప్పుడు 'బ్రిక్స్' వేదికగా డాలర్‌కు చెక్ పెట్టాలని చూస్తున్నాయి. 10 దేశాల కూటమిగా మారిన బ్రిక్స్, ఉమ్మడి కరెన్సీని లేదా 'బ్రిక్స్ పే' సిస్టమ్‌ను తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ఏడాది భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సులో దీనిపై చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే, డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తే బ్రిక్స్ దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అయితే ఈ బెదిరింపులకు చైనా లంగడం లేదు. పాశ్చాత్య దేశాల ఆర్థిక నమూనాకు భిన్నంగా చైనా నమూనా ఉంటుందని జిన్‌పింగ్ తెలిపారు. ''దేశం ఆర్థికంగా బలంగా ఉండాలంటే, బలమైన సెంట్రల్ బ్యాంక్ ఉండాలి. భారత్‌తో అన్ని సంబంధాలను అభివృద్ధి చేసుకోవాలని రష్యా భావిస్తోందని పెస్కోవ్ తెలిపారు. జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. ''ప్రపంచంలో బ్యాంకింగ్ ఆస్తులు, విదేశీ మారక నిల్వలు, క్యాపిటల్ మార్కెట్ పరిమాణంలో చైనా అగ్రగామిగా ఉంది. మనది చాలా పెద్ద దేశం. కానీ ఆర్థికంగా ఇంకా 'బలమైన' దేశంగా మారాలి. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిందని, దీని ప్రకారం రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన ఒక రోజు తరువాత పెస్కోవ్ ఈ విషయాన్ని తెలిపారు. అయితే రష్యాకు ఎలాంటి సమాచారం లేకపోయినా, ఆ దేశం నుంచి భారత్ చేస్తున్న చమురు కొనుగోళ్లు గణనీయంగా తగ్గినట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. రియల్ టైమ్ అనలిటిక్స్ కంపెనీ కప్లెర్ సమాచారం ప్రకారం ఈ ఏడాది జనవరిలో రష్యా నుంచి భారత్ చేసిన ఆయిల్ కొనుగోళ్లు ఒక మిలియన్ బ్యారెళ్లకు పడిపోయాయి. అంతకు ముందు నెలలో ఇది రెండు మిలియన్ బ్యారెళ్లకు పైగా ఉండేది. మరోవైపు కప్లెర్ సంస్థ సమాచారం ప్రకారం రష్యాకు బదులుగా ఇరాక్ నుంచి భారత్ చమురు కొనుగోళ్ళు పెరిగాయి.విదేశీ మారక ద్రవ్య మార్కెట్లలో యువాన్ వాడకాన్ని భారీగా పెంచాలని ఆయన సూచించారు. చైనాను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా మార్చడానికి 'బలమైన కరెన్సీ' అత్యవసరమని తేల్చిచెప్పారు. పెద్దదే, కానీ బలం చాలదు. ప్రస్తుత చైనా ఆర్థిక పరిస్థితిపై జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. అలాగే, సౌదీ అరేబియా నుంచి కూడా కొనుగోళ్లుపెరిగినట్లు కప్లెర్ తెలిపింది. భారత్ తనకు అవసరమయ్యే ముడి చమురులో 88 శాతాన్ని విదేశాల నుంచే కొనుగోలు చేస్తుంది. పటిష్టమైన ఆర్థిక సంస్థలు, అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆర్థిక కేంద్రాలు ఉండాలి. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండాలి. అప్పుడే మనం ప్రపంచ ప్రమాణాలను అందుకోగలం" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

# ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడి : ఎస్ఎఫ్ఐ

## -ఏడాది పాటు జెఎన్‌యు విద్యార్థి నేతల బహిష్కరణ

పల్లె వెలుగు ఫిబ్రవరి 4

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమ గొంతుపై కక్షగట్టిన యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ సస్పెన్షన్ వేటు వేసింది. విద్యార్థులు తమ సమస్యలు, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటం చేయకుండా బెదిరింపు చర్యల్లో భాగంగానే ఇలాంటి అప్రజాస్వామ్యక చర్యలకు పాల్పడింది. ఏడాది (రెండు సెమిస్టర్లు) పాటు జెఎన్‌యుఎస్‌యు నేతలను బహిష్కరించింది. అంతేకాకుండా విద్యార్థి నేతలకు వేలల్లో జరిమానా కూడా విధించింది. క్యాంపస్‌లో నిఘా కెమెరాల ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలలో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (జెఎన్‌యుఎస్‌యు) కార్యనిర్వాహకవర్గం పాత్ర ఉందని ఆరోపిస్తూ మాజీ యూనియన్ అధ్యక్షుడితో సహా, జెఎన్‌యుఎస్‌యు కార్యవర్గ సభ్యులను సస్పెండ్ చేసింది. దీనిపై విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అసమ్మతిపై ఈ చర్యను 'ప్రతీకార రాజకీయాలు'గా అభివర్ణించాయి. యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్న ఈ చర్యను ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడిగా ఎస్ఎఫ్ఐ పేర్కొంది.
జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షులు అదితి మిశ్రా, ఉపాధ్యక్షులు గోపికా బాబు, ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, సహాయ కార్యదర్శి డానిష్ అలీ, జెఎన్‌యుఎస్‌యు మాజీ అధ్యక్షులు నితీష్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. గతేడాది నవంబర్‌లో లైబ్రరీలు, తరగతి గదులతో సహా విద్యా ప్రదేశాలలో 'సామూహిక నిఘా' ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన నిరసనల సందర్భంగా జరిగిన సంఘటనపై విచారణ తరువాత ఈ క్రమశిక్షణ చర్య తీసుకున్నట్లు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. చీఫ్ ప్రొక్టర్ ఎన్ జనర్ధన్ రాజు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం, సెంటర్ ఫర్ పొలిటికల్ స్టడీస్ నుండి పిహెచ్‌డి స్కాలర్ అయిన నితీష్ కుమార్‌ను రెండు సెమిస్టర్ల పాటు బహిష్కరించి, తక్షణమే జెఎన్‌యు క్యాంపస్‌లోకి ప్రవేశించకుండా నిషేధించారు. విశ్వవిద్యాలయ ఆస్తులకు నష్టం కలిగించారనే ఆరోపణలపై ఆయనకు రూ.29 వేలు జరిమానా కూడా విధించారు. అయితే, విద్యార్థి నేతలు ఈ ఆరోపణలను తిరస్కరించారు. నిరసన శాంతియుతంగా జరిగిందని, విద్యా ప్రదేశాలలో పెరుగుతున్న నిఘా సాంకేతికతల వినియోగాన్ని వ్యతిరేకించడంపై దృష్టి సారించారని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు క్యాంపస్‌లో గోప్యత, ప్రజాస్వామ్య స్వేచ్ఛలను రాజీ పడుతున్నాయని పేర్కొన్నారు. డానిష్ అలీ మాట్లాడుతూ జెఎన్‌యుఎస్‌యు ఆఫీసు బేరర్లకు క్రమశిక్షణా ఆదేశాలు అందాయని అన్నారు. ''మాకు వర్సిటీ నుండి ఇప్పుడే ఆదేశాలు వచ్చాయి. మేము దీనిపై చర్చించి ఆందోళనకు సిద్ధం అవుతాం. విద్యార్థులంతా ఈ అప్రజాస్వామ్యక చర్యలపై ఐక్యంగా ఆందోళన చేస్తారు" అని ఆయన అన్నారు. జెఎన్‌యుఎస్‌యు మాజీ అధ్యక్షుడు నితీష్ కుమార్ కూడా విశ్వవిద్యాలయం నిర్ణయంపై తన బాధను వ్యక్తం చేశారు. 'జరిమానా కారణంగా, నేను తదుపరి సెమిస్టర్‌కు నా రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయలేను' అని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ తీసుకున్న ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్వేచ్ఛలను రాజీ పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను ''విద్యార్థి వ్యతిరేక" మరియు ''ప్రజాస్వామ్య విరుద్ధం" అని పిలుస్తూ, విద్యార్థుల ఆందోళనలను లేవనెత్తినందుకు ఎన్నికైన ప్రతినిధులను తొలగించడానికి పరిపాలన ప్రయత్నిస్తోందని యూనియన్ వాదించింది. జెఎన్‌యుఎస్‌యుని కూల్చివేసే ఎజెండాతో చేసిన కుట్రలను యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ చేసిన ఆదేశాలు ప్రతిబింబిస్తాయని పేర్కొంది. రాజకీయ వ్యక్తీకరణను లేదా విద్యార్థి కార్యకలాపాలను అరికట్టడానికి క్రమశిక్షణా విధానాలను ఉపయోగించలేరని విమర్శించింది. సంఘీభావం కోసం పిలుపు ''క్యాంపస్ రాజకీయాలపై లక్ష్యంగా చేసుకున్న దాడి"కి వ్యతిరేకంగా విద్యార్థులు, మద్దతుదారులు సంఘీభావంగా నిలబడాలని జెఎన్‌యుఎస్‌యు పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్య మార్గాలతో ఆదేశాలను వ్యతిరేకించడం కొనసాగిస్తామని పేర్కొంది. ''ఇది పరిపాలనను ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నం" అని స్పష్టం చేసింది. సస్పెన్షన్‌ను ఖండించిన ఎస్ఎఫ్ఐ. జెఎన్‌యుఎస్‌యు ఆఫీస్ బేరర్లకు అందజేసిన బహిష్కరణ నోటీసును, అలాగే వారిపై జారీ చేసిన బహిష్కరణ ఆర్డర్‌లను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. బహిష్కరణకు గురైన వారిలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధి, జెఎన్‌యుఎస్‌యు ఉపాధ్యక్షురాలు గోపిక బాబు కూడా ఉన్నారని తెలిపింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన




కార్యదర్శులు ఆదర్శ్ ఎం సాజీ, శ్రీజన్ భట్టాచార్యలు ప్రకటన విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జెఎన్‌యు అధ్యక్షురాలు, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కౌన్సిలర్ ఉత్స, ఎస్ఎఐ కౌన్సిలర్ దివ్య, మాజీ ఎస్ఎఐ కౌన్సిలర్ కృష్ణప్రియకు రూ.19 వేలు భారీ జరిమానాలు విధించారని తెలిపారు. ఆదేశాలు, జరిమానాలకు సంబంధించి జెఎన్‌యు పరిపాలన విభాగం తీసుకున్న అప్రజాస్వామ్యక చర్యలు జెఎన్‌యు విద్యార్థి సంఘం సమిష్టి ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. ఈ అణచివేత సమయం పరిపాలన ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడిస్తుందని అన్నారు. యుజిసి ప్రమోషన్ ఆఫ్ ఈక్విటీ రెగ్యులేషన్స్-2026 నిలుపుదలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి సిద్ధమవుతున్న కీలకమైన సమయంలో ఈ అణచివేత చర్యలకు పాల్పడ్డారని విమర్శించారు. కాబట్టి ఈ చర్యను విద్యార్థుల సమిష్టి ప్రతిఘటనను విచ్ఛిన్నం చేయడానికి ఒక ప్రయత్నంగా చూడాలని అన్నారు. ఎన్నికైన విద్యార్థి నేతలను బహిష్కరించడం జెఎన్‌యు విద్యార్థి వ్యతిరేక ఎజెండాను స్పష్టంగా ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఇది ఆర్ఎస్ఎస్ కు తొత్తుగా తనను తాను పూర్తిగా ప్రదర్శించుకుందని విమర్శించారు. జెఎన్‌యు పరిపాలన విభాగం ఇటీవల ఈ రకమైన 'క్రమశిక్షణా చర్యలను' సాధారణీకరిస్తోందని ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధమైన, నియంతృత్వ పాలన భారాన్ని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఇద్దరూ ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సామూహిక ప్రతిఘటన, విద్యార్థి ప్రజాస్వామ్యంపై లక్ష్యంగా చేసుకున్న ఈ దాడికి వ్యతిరేకంగా దేశంలోని మొత్తం విద్యార్థి లోకం, ప్రజాస్వామ్య శక్తులు జెఎన్‌యు విద్యార్థులతో సంఘీభావంగా నిలబడాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.

# కార్పొరేట్ మతతత్వ శక్తులను ఓడిద్దాం

పల్లె వెలుగు ఫిబ్రవరి 4

భారతదేశ కార్మిక వర్గం మరొకసారి ప్రతిఘటనా పోరాటానికి పిలుపునిచ్చింది. కేంద్ర కార్మిక సంఘాలన్నీ కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారత కార్మికవర్గం చేస్తున్న 8వ దేశవ్యాప్త సమ్మె ఇది. సంయుక్త కిసాన్ మోర్చా, ఇతర వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ సమ్మెకు బేషరతు మద్దతు ప్రకటించడం కేవలం సంఘీభావం కాదు. అర్.ఎస్.ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, దోపిడి విధానాలను నిరసిస్తూ కష్టజీవులు అందరూ ఐక్యంగా తమ సత్తా చూపాలనుకుంటున్న సందర్భం. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఈ సమ్మె పిలుపును క్రియాశీలంగా బలపరుస్తున్నది. పార్టీ సభ్యులు, క్యాడర్, పార్టీ సానుభూతిపరులు అందరూ, ప్రతి ఒక్కరూ‌ ప్రతి ఫ్యాక్టరీలో, ప్రతి ఆఫీసులో, ప్రతి క్షేత్రంలో, ప్రతి ఇంట్లో ఈ సమ్మె పిలుపు ప్రతిధ్వనించేలా కృషి చేయాల్సిన బాధ్యతను తలకెత్తుకోవాలి. సమ్మె నేపథ్యం. కార్మికులు, కష్టజీవులు, వ్యవసాయ కార్మికులు, రైతుల జీవనోపాధి మీద మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో దాడులు జరగడం మనం చూస్తున్నాం. 'సంస్కరణల' పేరిట మోడీ ప్రభుత్వం నయాఉదారవాద విధానాలను దూకుడుగా అమలుచేస్తున్నది. వ్యాపారాన్ని సరళతరం చేసే పేరిట యథేచ్ఛగా దోపిడి చేసుకునే అవకాశం కల్పించింది. శతాబ్ద కాలం పాటు కార్మికవర్గం సమరశీల పోరాటాలు, అశేష త్యాగాలతో సాధించుకున్న 'హక్కు'లను 'లేబర్ కోడ్'ల పేరిట కాలరాయాలని చూస్తున్నది. భారత కార్మిక వర్గాన్ని ఎలాంటి రక్షణకు అవకాశం లేని నిస్సహాయులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నది. సంఘం పెట్టుకునే హక్కు, ఉమ్మడి బేరసారాల హక్కు, 8 గంటల పనిదినాలను హుళక్కి చెయ్యాలని చూస్తున్నది. 'నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్' పేరిట ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఇంధన, రవాణా రంగాలలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను అగ్గువకి గుప్పెడు మంది ఆశ్రిత పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నది. ఇది సంక్షేమ రాజ్యానికి ఆధారమైన సార్వభౌమ పునాదులపై దాడి చెయ్యడం మినహా మరొకటి కాదు.
మతతత్వ-కార్పొరేట్ శక్తులు కార్మిక వర్గాన్ని అస్థిత్వ రాజకీయాల పేరిట విడగొట్టి వాళ్ళలో వాళ్ళకు తంపులు పెట్టి దేశ సంపదను, జాతి వనరులను అడ్డూ అదుపు లేకుండా కొల్లగొట్టేందుకు చూస్తున్నాయి. పోరాటం పట్ల సి.పి.ఎం వైఖరి. కార్మికవర్గ పోరాటాలను సి.పి.ఎం బలపరుస్తున్నది అంటే అది కేవలం సంఘీభావ ప్రకటన కాదు, విప్లవోద్యమ కర్తవ్యంలో భాగంగా పరిగణిస్తున్నది. జనతా ప్రజాస్వామిక విప్లవానికి, పెట్టుబడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సాగించే పోరాటాలకు మధ్యన అవినాభావ సంబంధం ఉన్నది. ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయడం ద్వారా లేబర్‌కోడ్‌లను రద్దు చెయ్యడం, గతంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్ధరించి మరింత బలోపేతం చెయ్యడం, ద్రవ్యోల్బణానికి తగినట్లుగా మెరుగైన వేతనాలు సాధించుకోవాలన్న కార్మికవర్గం ఆకాంక్షలు నెరవేర్చడానికి మనం కృషి చేస్తున్నామని పార్టీ క్యాడర్ అర్థం చేసుకోవాలి. సామాజిక భద్రత సాధించుకోవడానికి కార్మిక వర్గం చేస్తున్న పోరాటం ఇది. మన దేశ శ్రామికవర్గంలో 90 శాతంగా ఉన్న అసంఘటిత కార్మికవర్గానికి సార్వజనీన వైద్య సౌకర్యం, పెన్షన్లు సాధించడానికి చేస్తున్న పోరాటం ఇది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్ గ్రామీణ నిరుద్యోగంపై చేస్తున్న పోరాటంగా మనం చూడాలి. అలాగే వివిధ ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న లక్షలాది ఖాళీలను తక్షణమే భర్తీ చెయ్యాలన్న డిమాండ్ విద్యాధికులలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి చేస్తున్న పోరాటంగా గుర్తించాలి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, విద్యుత్




సవరణ బిల్లులు రైతులు, చిరు వ్యాపారస్థులు, చిన్న పరిశ్రమల యజమానులతో పాటు వినియోగదారులైన ప్రజలందరికీ తీవ్ర నష్టం చేకూర్చేవే. ఈ బిల్లులు మన వ్యవసాయ రంగాన్ని, చిన్న-మధ్యతరహా పరిశ్రమలను, ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని, కరెంట్ వినియోగదారులను దుంపనాశనం చేస్తాయి. భద్రత రీత్యా అత్యంత వ్యూహాత్మకమైన, అత్యంత ప్రమాదకరమైన అణు విద్యుత్ ఉత్పాదన రంగంలోకి ప్రైవేటు, విదేశీ పెట్టుబడిదారులకు ప్రవేశం కల్పించడానికిడఅలాగే బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడాన్ని వ్యతిరేకించడానికి ఉద్దేశించిన ఈ సమ్మె పిలుపు విచ్చలవిడి ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి ఉద్దేశించినదే. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవడం అంటే దేశ సౌర్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవడమే. ఈ కారణాలన్నింటి దృష్ట్యా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె పిలుపును సి.పి.ఎం బలపరుస్తున్నది. పార్టీ క్యాడర్ యావత్తూ ఆ రోజున సమ్మెకు సంఘీభావంగా నిలబడాలి. సమ్మె జయప్రదం కావడానికి కేవలం ఫ్యాక్టరీలు, ఆఫీసులు మూగబోవడం తార్కాణం కాదు. కార్మిక వర్గం వీధుల్లో, పొలాల్లో కొదమ సింహాల్లా గర్జించడమే సమ్మె జయప్రదానికి సూచిక. వరకు-పార్టీ శాఖలన్నీ సమ్మె రోజున విస్తృత జన సమీకరణకు పూనుకోవాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com